Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా బుధవారం నెల్లూరు ఇస్కాన్ ఆలయంలో జగన్నాథ, సుభద్ర, బలదేవులకు అలంకరణ

6



నగరంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఆత్మకూరు బస్టాండ్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో నిలిచిన నీరు

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం 17 ఆగస్టు 2017 పేజీలు 16

ఒకరోజు కస్టడీ

కావలి కోర్టు అనుమతి

నలుగురు బుకీలను విచారిస్తున్న పోలీసులు



ఈనాడు, నెల్లూరు

క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో మరో నలుగురు బుకీలను పోలీసు కస్టడీకి అనుమతిస్తూ కావలి కోర్టు అనుమతించింది. ఒక రోజు విచారణకు మాత్రమే అనుమతి లభించింది. కావలి పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో వెంకటేశ్వర్లు, సుశాంత్, శ్యాంప్రసాద్, అనిల్‌కుమార్‌లు నిందితులుగా ఉన్నారు. నెల్లూరు పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితులుగా ఉన్న అయిదుగురు బుకీలను మూడు రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించడం, విచారణ అనంతరం తిరిగి జైలుకు అప్పగించడం తెలిసిందే. కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మొత్తం తొమ్మిది మంది బుకీలను విచారణ కోసం పోలీసులు కస్టడీకి తీసుకున్నట్లయింది. కావలి కోర్టు అనుమతించిన బుకీల విచారణ మొదలైంది. వ్యవధి తక్కువగా ఉండటంతో పోలీసులు అవసరమైన సమాచారాన్ని సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. కస్టడీకి వ్యవధి సరిపోదన్న ఆలోచనలో పోలీసు అధికారులు ఉన్నారు.

ఒకే రోజు.. పోలీసు కస్టడీ

కావలి పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితులుగా నలుగురు బుకీలను కేవలం ఒక్క రోజు మాత్రమే కోర్టు అనుమతి జారీ చేసింది. బుధవారం సాయంత్రం అయిదు గంటల నుంచి కస్టడీకి తీసుకుని.. గురువారం సాయంత్రం అయిదు గంటలకు మళ్లీ కావలి సబ్ జైలుకు అప్పగించాల్సి ఉంది. విచారణకు పెద్దగా సమయం సరిపోదని పోలీసులు భావిస్తున్నారు. సాయంత్రం అయిదు గంటలకు కస్టడీకి తీసుకున్న తర్వాత వైద్య పరీక్షలు పూర్తి చేయటానికి కనీసం రెండుమూడు గంటల వ్యవధి పడుతుంది. రాత్రి వేళల్లో నిందితులను విచారించటానికి అవకాశం లేదు. బుధవారం సాయంత్రం కస్టడీకి తీసుకున్నా ప్రశ్నించటానికి పెద్దగా వ్యవధి దొరకదని పోలీసులు భావిస్తున్నారు. గురువారం సాయంత్రం కచ్చితంగా అయిదు గంటలకు బుకీలను మళ్లీ జైలుకు అప్పగించాల్సి ఉంది. మళ్లీ వైద్య పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే.. జైలుకు పంపాల్సి ఉంది. విచారణ మధ్యాహ్నం రెండు గంటలకు పూర్తి చేసి పంపితేనే వ్యవధి సరిపోతుంది. అంటే కేవలం కొన్ని గంటల వ్యవధి మాత్రమే విచారణకు దొరుకుతుందని అంచనా వేస్తున్నారు. కొద్ది గంటల్లో పూర్తి స్థాయిలో ప్రశ్నించటానికి అవకాశం ఉండదని భావిస్తున్నారు.

నిందితుల నుంచి సమాచారం సేకరించటానికి ముందు సీడీఆర్‌లో ఉన్న విషయాలు.. అందుకు అనుగుణంగా ప్రశ్నలను తయారు చేయటానికి వ్యవధి ఎక్కువగా ఉంటుంది. నిందితులు నలుగురి నుంచి సమాచారం కొద్ది గంటల వ్యవధిలో ఎలా రాబట్టాలి? ఇదే పోలీసులకు అంతుచిక్కకుండా ఉంది. ఇప్పటికే ..7లో

బదిలీ అధికారి సంతకం దొడ్డిదారి




నగరపాలనలో మరో కుంభకోణం

పన్ను మదింపులో భారీ దోపిడీ

ఇప్పటి వరకు 29 దస్త్రాలకు కాళ్లు

చర్యకు సిఫారసు: కమిషనర్



ప్రభుత్వ కార్యాలయాల్లో దస్త్రం కదలాలంటే ఆమ్యామ్యాలు ఇవ్వాలన్నది పాత మాట. అప్పుడే ఆగమేఘాల మీద దస్త్రాలు పరుగులు పెడతాయి. ఇది నిరంతరం ఎక్కడో ఒక చోట కనిపించే వ్యవహారం.

నగరపాలక సంస్థలో చూడండి. బదిలీపై వెళ్లిన అధికారి తన దగ్గర ఉన్న డిజిటల్ తాళంచెవి(కీ)ని తెరచి హడావుడిగా దస్త్రాల్లో సంతకాలు చేశారు. అది కూడా సుమారు మూడు వారాల తర్వాత వచ్చి మరీ సంతకాలు పూర్తి చేశారు. ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చినవి కొన్ని. ఇంకా ఎన్ని జరుగుతున్నాయనే దానిపై అధికారులు దృష్టి సారించారు. ఇదీ నగరపాలక సంస్థలో వెలుగు చూసిన నిజం. సదరు బదిలీపై వెళ్లిన అధికారి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

ఈనాడు-నెల్లూరు

నగరపాలక సంస్థలో రెవెన్యూ విభాగాన్ని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని కమిషనర్ ఢిల్లీరావు ఒకవైపు కసరత్తు చేస్తున్నారు. నగరంలో ఉన్న వాణిజ్య సముదాయాలకు సంబంధించి పన్ను మదింపులో భారీ వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు బాధ్యతలు అప్పగించి తక్కువ పన్ను మదింపు సరిచేసే విధంగా కార్యాచరణ తెరపైకి తీసుకువచ్చారు. ఒకవైపు ఇది కొనసాగుతుంటే మరోవైపు నగరపాలక సంస్థ ఆర్థిక వనరులను దెబ్బతీసే విధంగా సిబ్బంది తమ వంతుగా మార్గాలను వెతుకుతూనే ఉన్నారు. తాజాగా భారీ కుంభకోణానికే రెవెన్యూ విభాగానికి చెందిన సిబ్బంది తెరతీశారు. బదిలీపై వెళ్లిన అధికారిని వెనక్కు రప్పించి రహస్యంగా డిజిటల్ కీ సాయంతో పెండింగ్‌లో ఉన్న దస్త్రాలపై సంతకాలు చేయించారు. ఈ వ్యవహారం నగరపాలక సంస్థలో సంచలనంగా మారింది. మొత్తం వ్యవహారంలో భారీ మొత్తంలో చేతులు మారినట్లు సమాచారం.

నిజమే..

ఢిల్లీరావు, కమిషనర్

బదిలీపై వెళ్లిన అధికారి సంతకంతో దస్త్రాలు కదిలిన విషయం వాస్తవమేనని నగరపాలక సంస్థ కమిషనర్ ఢిల్లీ రావు చెప్పారు. ఆయన 'ఈనాడు'తో మాట్లాడుతూ మొత్తం వ్యవహారంపై విచారణ చేయిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు 29 దస్త్రాలను గుర్తించామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి నిర్వహించారా? బయటి నుంచి డిజిటల్ కీ సాయంతో అక్రమాలకు పాల్పడ్డారా? అనే విషయమై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. మొత్తం వ్యవహారంపై నివేదికను తయారు చేసి.. ఇప్పటి వరకు లభించిన సమాచారం వరకు డీఎంఈ కార్యాలయానికి పంపనున్నట్లు పేర్కొన్నారు.

కథ ఎలా నడిచిందంటే..

ఇళ్లకు, వాణిజ్య భవనాలకు పన్ను మదింపు చేయాలంటే నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగంలో పనిచేసే సిబ్బంది ప్రమేయంతోనే జరుగుతుంది. పన్ను మదింపు విషయంలో భవన యజమానులకు పన్ను మొత్తం తగ్గించటానికి సిబ్బంది ఏదో ఒక మార్గాన్ని సూచించి ..7లో



నాయుడుపేట: పూడేరు ఎస్టీ కాలనీలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి పథకం 3



సూళ్లూరుపేట: కోటపోలూరు వద్ద దెబ్బతిని ప్రయాణానికి అనువుగా లేని చప్టా 7



గూడూరు పట్టణం: కనీస వసతులకు నోచుకోని శ్రీపొట్టి శ్రీరాములు పార్కులో ఇలా.. 16

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఆర్థిక పరిపుష్టి..చెత్తకు విముక్తి!

పల్లెల్లో వర్మీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటు | జిల్లాలో వంద శాతం సాధించేందుకు సన్నాహాలు



.ఇక ఈ పరిస్థితులు ఉండవు..

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో స్థానిక సంస్థలకు ఆర్థిక పరిపుష్టి చేకూర్చడానికి వర్మీ కంపోస్టు యూనిట్లను జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇందు కోసం విడతల వారీగా సిబ్బందికి శిక్షణ ఇస్తున్నారు. దీనికి సంబంధించి జిల్లాలోని 940 గ్రామపంచాయతీలలో ప్రత్యేకంగా షెడ్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు ఇప్పటికే సుమారు 500 పంచాయతీలలో స్థల సేకరణ కూడా ప్రారంభించారు. తొలివడతగా 25 కేంద్రాల్లో వర్మికంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేసి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రయోగాత్మకంగా అధికారులు వివరించారు. దీంతో ఆయా పంచాయతీలు పోటీతత్వంతో పనిచేయడం ప్రారంభించాయి. ప్రభుత్వాలు అవార్డులు ఇచ్చే సమయంలో..వర్మీ కంపోస్టు యూనిట్లకు కృషిచేస్తున్న పంచాయతీలకు ప్రత్యేక మార్కులు వేయనున్నారు.

ఉపాధి నిధులతో ఊతం : వర్మీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును ఉపాధి హామీ పథకం ద్వారా విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా 2018 డిసెంబరు నాటికి జిల్లావ్యాప్తంగా ఈ యూనిట్లను ఏర్పాటు చేయడమే కాకుండా. . ప్రతీ పంచాయతీకి ఆదాయ వనరులుగా మార్చే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నారు.

బహుళ ప్రయోజనాలు : జిల్లావ్యాప్తంగా ఈ వర్మీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటు వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. ప్రతి ఇంటిలోని వంటింటి వ్యర్థాలు (కూరగాయల తొక్కలు, మిగిలిపోయిన అన్నం, టీ, కాఫీపొడి, కోడిగుడ్ల పెంకులు) ప్లాస్టిక్ సంచులు, కవర్లు, సబ్బు, షాంపూ, బిస్కెట్, పాలు, తినుబండారాలకు సంబంధించిన అనేక రకాల కవర్లను ఇలా నిరుపయోగమైన వస్తువులన్నింటిని సేకరిస్తారు. వీటిని తడి, పొడి చెత్తగా వేరుచేస్తారు. వీటిని సేకరించేందుకు గ్రామాల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఆ కమిటీలు అవసరమైన కూలీలను పెట్టుకుని ప్రత్యేకంగా రిక్షా, ట్రాక్టర్ల ద్వారా ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను సేకరిస్తున్నారు. ఇలా సేకరించిన వ్యర్థాలన్నింటిని స్థానిక పంచాయతీలో ఏర్పాటు చేసే సంపద తయారీ కేంద్రం వద్దకు వాటిని పంపుతారు. అక్కడ తడి చెత్తను విడిగా ఆరబెట్టడం.. పొడిచెత్తనంతా వేరేగా నిల్వ చేయడం చేస్తారు. పొడి చెత్తను 12 రకాలుగా వేరుచేసి దాన్ని ఆయా కొనుగోలుదారులకు విక్రయిస్తారు. అక్కడ నుంచి ప్రక్రియ మొదలవుతుంది. తడి చెత్త ద్వారా నాణ్యత గల వర్మీ కంపోస్టు ఎరువును వానపాముల ద్వారా తయారుచేస్తారు. సాంకేతికపరంగా ఇన్సులేటర్, ష్రడ్డర్ ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేస్తారు. దీనివల్ల గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య చాలా వరకు పరిష్కారమవుతుంది. అదే సమయంలో ఎందుకు పనికిరావనుకున్న వ్యర్థాలతో ఆదాయం సమకూరనుంది.

> గ్రామాలను ప్రధానంగా పట్టి పీడిస్తోంది పారిశుద్ధ్య సమస్య.. ఎక్కడికక్కడే చెత్తాచెదారాలు, వ్యర్థాలు, ఇళ్ల ముందు మురికి గుంటలు..ఈ అపరిశుభ్రత అన్ని అనర్థాలకు దారితీస్తోంది. అయితే ఈ వ్యర్థాలనే సద్వినియోగం చేసుకుంటూ..వాటిని పైసలు వచ్చే మార్గాలుగా మలచుకుని పల్లెలను స్వచ్ఛభారత్‌వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అప్పుడే జిల్లాలో వర్మీకంపోస్టు యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. జీరో వేస్ట్ (100 శాతం) ప్రతి గ్రామంలో చెత్త సేకరణకు వింజమూరు, కావలి మండలంలోని ఆర్‌సీ పాలెం, బుచ్చి మండలంలోని ఇస్కపాలెం గ్రామాలు ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం అమలుతీరుతెన్నులపై పరిశీలిస్తే..



వింజమూరులో రెండు రంగుల ప్లాస్టిక్ బుట్టల పంపిణీ

ప్రత్యేక సిబ్బంది నియామకం : ప్రతి 2500-3000 జనాభా కలిగిన పంచాయతీల్లో స్థానిక ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రయివేటుగా ఒకవ్యక్తిని నియమించుకోవాల్సి ఉంటుంది. అతడికి ఒక సైకిలిస్తారు. అతని ద్వారా అందరిని చైతన్యపరుస్తారు. ప్రతి 1000 మంది జనాభాకు ఒక రిక్షాను కేటాయిస్తారు. ఆ రిక్షా ద్వారా సిబ్బంది ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరిస్తారు.

అన్ని సంస్థల భాగస్వామ్యం : ఇంటింటికే కాదు.. ప్రతి పల్లెలో ఉన్న హోటళ్లు, పాఠశాలలు, ఇతర సంస్థలను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేస్తున్నారు. పకడ్బందీ ప్రణాళిక ప్రకారం చెత్తను సేకరించడం నుంచి సేంద్రియ ఎరువు తయారీ వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామాల్లోని ఖాళీస్థలాల్లో ఎక్కడపడితే అక్కడ పశుపక్ష్యాదుల కళేబరాలు,ఎముకలు వంటివి కనిపించకుండా ఆ కమిటీ పర్యవేక్షిస్తుంది. అలాంటివాటిని ఎప్పటికప్పుడు దహనం చేయడం, పాతిపెట్టడం వంటి చర్యలు చేపడుతుంది. ఇలా ప్రతి అంశంలో మార్పును తీసుకురానున్నారు. రాబోయే రోజుల్లో పల్లెల్లో పశువుల రొచ్చు, చెత్తచెదారాలు వంటివి కనిపించకుండా స్వచ్ఛతకు మారుపేరుగా తయారుచేయాలన్నది ప్రధాన ఉద్దేశం.



ఇంటింటికి ప్రోత్సాహక కమిటీ సభ్యులు ఇలా..

అడుగు ముందుకు.. జిల్లావ్యాప్తంగా 46 మండలాల్లో వర్మీ కంపోస్టు యూనిట్ల ఏర్పాటు ఉద్యమంలా మొదలైంది. కొడవలూరు మండలం నుంచి కొడవలూరు పంచాయతీ, మనుబోలు మండలంలోని మనుబోలు, మర్రిపాడుమండలంలోని మర్రిపాడు, వింజమూరు మండలంలోని వింజమూరు, రాపూరు మండలంలోని జోరేపల్లి, ఏఎస్‌పేట, అనంతసాగరం, ఇందుకూరుపేట మండలంలోని బిట్ 2, దగదర్తి మండలంలోని దగదర్తి, ఉదయగిరి మండలంలోని ఉదయగిరి, బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని ఇస్కపాలెం, బోగోలు మండలంలోని బోగోలు, ఆత్మకూరు మండలంలోని మహిమలూరు, కావలి మండలంలోని అన్నగారిపాలెం, ఆర్.సీ. పాళెం, చిల్లకూరు మండలంలోని చిల్లకూరు, వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి, అల్లూరుమండలంలోని అల్లూరు, ఎస్‌ఆర్‌పురం మండలంలోని ఎస్‌ఎంపురం,కోవూరు మండలంలోని పాటూరు, కావలిలోని ఆర్‌సీ పాలెం, నాయుడుపేటలోని పేడూరు, కలిగిరి మండలంలోని కలిగిరి గ్రామపంచాయతీల్లో వర్మికంపోస్టు యూనిట్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

ప్రజల సమన్వయంతో ఉద్యమంలా..

– శ్రీహరి, ఇన్‌ఛార్జి డీపీవో



జిల్లా కలెక్టర్ సహకారంతో ఒక ఉద్యమంలా జిల్లాలో వర్మికంపోస్టు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోనే మనజిల్లా ప్రత్యేకతను నిలుపుకొనేలా కృషి చేస్తున్నాం. ఇందుకు గ్రామస్థాయిలో పంచాయతీ సిబ్బంది ప్రజలను చైతన్యపరిచి కలిసికట్టుగా నడిపించడంలో చొరవ చూపాల్సి ఉంటుంది. అందరూ కలిసి విజయం వైపు అడుగులు వేయాలి. ఈనెల 17వ తేదీ నుంచి పలు గ్రామాల్లో దీనిపై ప్రత్యేకశిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాం.

పెళ్లి వాహనం బోల్తాపడి ఏడుగురికి గాయాలు

నూతన వధూవరులకు తప్పిన ప్రమాదం

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి-రాపూరు జాతీయ రహదారిలోని కలపాడు గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం బొలెరో వాహనం అదుపు తప్పి పల్టీలు కొట్టుకుంటూ పొలాల్లోకి దూసుకువెళ్లడంతో నూతన వధూవరులు సహా ఏడుగురికి గాయాలయ్యాయి. బంగారుపేటకు చెందిన ఉదయగిరి గణేష్‌కు నెల్లూరుకు చెందిన శిరీషతో బుధవారం పెంచల కోనలో వివాహమైంది. అనంతరం నూతన వధూవరులు ఇంటికి వచ్చేందుకు పెంచలకోన నుంచి బయలుదేరారు. వెంకటగిరి సమీపంలోని కలపాడు వద్దకు వచ్చేసరికి వాహనంలో ఇంజిన్ ఆయిల్ లీక్ అవడంతో స్టీరింగ్ పట్టేసింది. ప్రమాదాన్ని గ్రహించిన డ్రైవర్ వెంకటేష్ వాహనం వేగం తగ్గించేందుకు ప్రయత్నించేలోపే ఒక్కసారిగా వాహనం రోడ్డు పక్కన ఉన్న రక్షణ గోడను రాసుకుంటూ వేగంగా సమీప పొలంలోకి పల్టీలు కొట్టుకుంటూ వెళ్లింది. దీంతో వాహనంలో ఉన్న వారు ఆర్తనాదాలు చేయడంతో ఇదే మార్గంలో వెళుతున్న 'ఈనాడు' ప్రకటనల సేకరణ ప్రతినిధి రాంగోపాల్ స్పందించి స్థానికుల సహాయంతో పొలంలో పడిన వాహనం అద్దాలు పగులగొట్టి తీవ్రగాయాలైన నూతన వధూవరులు గణేష్, శిరీషను ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాహనంలో ఉన్న మిగతా వారిని వెలుపలకు తీసి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంలో పెళ్లి కుమారుడు గణేష్‌కు కాలు విరిగింది. పెళ్లి కుమార్తె శిరీష తలకు గాయమైంది. ఇదే వాహనంలో ప్రయాణిస్తున్న వరలక్ష్మి, చెంచయ్య, చిన్నారి లొలిత, వాహన డ్రైవర్ వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వీరికి ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు శ్రీనివాసులు, దీప్తి, జిలాని ప్రాథమిక చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. పోలీసులకు సమాచారం అందించారు.



పొలాల్లో బోల్తా పడిన వాహనం



గాయపడిన వరుడు గణేష్, వధువు శిరీష, లొలిత, చెంచయ్య



గాయపడిన వరలక్ష్మి

బురద పొలాలతో తప్పిన ప్రాణాపాయం : ఇటీవల కురిసిన వర్షాలకు పొలాలలో నీరు నిలిచి కాస్త బురదమయంగా మారాయి. దీంతో పొలం మెత్తగా ఉండడంతో వాహనం వేగంగా వచ్చి బోల్తా పడి పల్టీలు కొట్టుకుంటూ వెళ్లినా ప్రాణాపాయం తప్పింది. వాహనం బోల్తా పడిన ప్రాంతంలో నీరు వెళ్లేందుకు చిన్న కాలువ ఉండడం, అందులో నీరు ఉండడంతో ప్రమాదం తీవ్రత తగ్గింది.

సమాచార ప్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ.	2756
సవర ధర	రూ.	22,048
వెండి కిలో	రూ.	41,400
వెండి గ్రాము	రూ.	41.40

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు		
సన్నవి	రూ॥	1,500
పెద్దవి	రూ॥	3,000
పొదలకూరు		
సన్నవి	రూ॥	1,000
పెద్దవి	రూ॥	2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	84
రిటైల్	99
లేయర్	82
బ్రాయిలర్స్	139
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	163
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	92
లేయర్	82
బ్రాయిలర్స్	152
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	178
లేయర్ మాంసం	140

రోడ్డుప్రమాదంలో క్లీనర్ మృతి

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో దానిలోని క్లీనర్‌కు తీవ్ర గాయాలై ఆసుపత్రికి చేరిన కొద్దిసేపటికే మృతిచెందిన సంఘటన బుచ్చిరెడ్డిపాలెం సమీపంలోని కనిసిరిపాలెం ముంబయి జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు. కృష్ణపట్నం పోర్టు నుంచి బేతంచెర్లకు బొగ్గులోడును తీసుకెళ్తున్న లారీ బుచ్చిరెడ్డిపాలెం సమీపంలోని కనిసిరిపాలెం వద్ద ఆ లారీ డ్రైవర్ మూత్రవిసర్జనకు వెళ్లేందుకు లారీని రోడ్డుపక్కన నిలిపాడు. ఈ సమయంలో పోర్టు నుంచి మరో లారీ బొగ్గులోడుతో వస్తూ ముందు ఆగి ఉన్న లారీని అతివేగంగా ఢీకొంది. కడప జిల్లా వల్లూరు మండలం సోలాగంగన్నపల్లికి చెందిన లారీ క్లీనర్ పట్నం నాగూరుబాషా (24) లారీలో ఇరుక్కుపోయి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరిన కొద్దిసేపటికే క్లీనర్ మృతిచెందాడు. సంఘటనా స్థలం నుంచి లారీ డ్రైవర్ పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుచ్చిరెడ్డిపాలెం పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపు తప్పి..

జలదంకి : ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాపడిన ప్రమాదంలో బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడని ఎస్సై తెలిపారు. వేములపాడు గ్రామానికి చెందిన పందల వెంకటరమణయ్య (40) కావలి నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా వేములపాడు, బోయలపాడు మధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. తీవ్రగాయలైన వెంకటరమణయ్యను 108 వాహనంలో కావలి ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

APPOINTMENTS

WANTED

Here is an opportunity for those who wish to aspire a bright career in Health Care Sector.


Required for:-

- Department of Nursing:
  Qlf: GNM/B.Sc., Nursing
  with 0-3 years experience.
- Department of Pharmacy:
  Qlf: B.Pharm/D.Pharm
  with 0-3 years experience.
- Front Office
  0-3 years experience.

For more details contact:
8008 104 190

NH 5, Chintphareddypalem crossroads
Nellore, AP India. T: 0861-6680100
www.simhapurihospitals.com

Simhapuri Hospitals
Multi Super Specialty Services



ఫోన్ : 08623-242076

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం

సూళ్లూరుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు, నెల్లూరు జిల్లా

సీల్డు టెండర్లు ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో వేంచేసియున్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానముకు ఈ క్రింది తెలిపిన వివిధ ఐటములు సరఫరా చేయుటకుగాను వరుస సంఖ్య 2 నుండి 5 వరకు తెలిపిన ఐటములుకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. తేది : 16-08-2017 నుండి 26-08-2017 వరకు టెండరు షెడ్యూలు దేవస్థానం కార్యాలయంలో రూ. 500/- చెల్లించి పొందవలెను. టెండరు షెడ్యూలు దాఖలుకు ది. 29-08-2017 సాయంత్రం 4 గం॥ల వరకు అనుమతించబడును. ది. 30.08.2017 ఉదయం 10 గం॥లకు టెండర్లు తెరవబడును. వరుస సంఖ్య 1లో ఐటమునకు ఆన్‌లైను టెండరు ద్వారా బిడ్‌లు కోరడమైనది. వివములకు www.eprocurement.gov.in లో Endowment Department Marketing నందు చూడగలరు. షెడ్యూలు ప్రారంభ ది 16-08-2017 నుండి 26-08-2017 సాయంత్రం 4 గం॥ల వరకు.

వ.నెం.	ఈ–ప్రొక్యూర్‌మెంట్	ధరావత్తు రూ.	పాట కాలపరిమితి
1.	కిరాణా సరుకులు సరఫరా చేయుటకు	1,00,000/-	01-10-2017 నుండి 31-3-2018 వరకు (6 నెలలు)
	దసరా నవరాత్రులు		
	సీల్డు టెండరు		
2.	పుష్పం సరఫరా చేయుటకు	10,000/-	21-09-2017 నుండి 30-9-2017 వరకు
3.	విద్యుత్తు దీపాలంకరణ చేయుటకు	10,000/-	
4.	స్టేజి, షామియానాలు వేయుటకు	10,000/-	
5.	అమ్మవారికి అలంకారం చేయుటకు	5,000/-	

గుర్తింపుకార్డు జతపరచని టెండర్లు పరిశీలించబడవు.

తేది : 11-08-2017
సూళ్లూరుపేట

ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

ఇట్లు : ఆళ్ళ శ్రీనివాసరెడ్డి
కార్యనిర్వహణాధికారి

నిధులు పక్కదారి.. ఎవరు జవాబుదారి?



గ్రామాల్లో తాగునీటి బావులు, బోర్ల ఏర్పాటు
వరదొచ్చినా.. మండు వేసవైనా కేటాయింపులే
ఆర్‌డబ్ల్యూఎస్ పనుల్లో గుత్తేదారుల చేతివాటం


పెళ్లకూరు మండలం బంగారంపేటలో ఇటీవల తవ్విన బావి

నాయుడుపేట మండలం అరవపెరిమిడి గ్రామంలో తాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉందని, రెండు చోట్ల రూ. 7.50 లక్షలతో బావులు తవ్వారు. ఇప్పటి వరకు మోటార్లు అమర్చలేదు. వీటిని చెరువుల సమీపంలో తవ్వకాలు చేయడంతో వర్షాల సమయాల్లో పూడిపోయే ప్రమాదం ఉందని స్థానికుల వాదనగా ఉంది. గ్రామస్థులకు ఉపయోగపడని నిధుల వ్యయం గుత్తేదారుల కోసమే చేసినట్లయ్యింది.

దొరవారిసత్రం మండలం మేలనాలత్తూరు, కొత్తపల్లి, సింగనాలత్తూరు గ్రామాల్లో బావుల కోసం రూ.10 లక్షల మేర వెచ్చించారు. ఇందులో ఏ ఒక్కటీ ఇప్పటి వరకు నీటిని అందించిన పరిస్థితి లేదు. బావులను మాత్రం తవ్వారు.

సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలం లింగంపల్లిలో తాగునీటి సరఫరాకు రూ.1.30లక్షలు వెచ్చించి బోరు ఏర్పాటు చేశారు. ఇందులో ప్రస్తుతం నీరు రాక నిరుపయోగంగా మారింది. సమీపంలో రూ.లక్షలు వెచ్చించి వేసిన మరో రెండు బోర్లు కూడా ఇలాగే నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి.

వాకాడు మండలం జమీన్‌కొత్తపాళెం, జువ్వినట్టు, నెల్లిపూడిల్లో రూ.5లక్షలతో తాగునీటి వసతులు కల్పించేందుకు బోర్లు వేశారు. అయితే నీరు మాత్రం పడలేదు. నిధులు వృథా అయ్యాయి.

నాయుడుపేట మండలం పూడేరు పంచాయతీ ఎస్టీ కాలనీలో రూ. లక్షలు ఖర్చు చేసి నిర్మించిన తాగునీటి పథకం నిర్వహణ సరిగా లేక నిరుపయోగంగా మారింది. రెండేళ్ల కిందట రూ.3లక్షల వరకు ఖర్చు చేసి మినీ రక్షిత పథకాన్ని నిర్మించారు. మూడు ప్రాంతాల్లో సింథటిక్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. పంపుసెట్టు, పైపులు నాణ్యత లేనివి కావడంతో పనిచేయక నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం నీటి సరఫరా లేక స్థానికులు దూరంగా ఉన్న బావుల నుంచి కాలినడకన వెళ్లి తెచ్చుకొంటున్నారు.

న్యూస్‌టుడే బృందం

జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్ (స్పెషల్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్) , నాన్ సీఆర్‌ఎఫ్(కెలామిటీస్ రిలీఫ్ ఫండ్) కింద ఈ ఏడాది రూ.14 కోట్ల మేర నిధులు విడుదల చేశారు. పది నియోజవర్గాలో ఆర్‌డబ్ల్యూఎస్ కింద తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాడానికి ఈ నిధులు వెచ్చించాల్సి ఉంది. ఇందు కోసం నిధులకు ఎలాంటి కొరత ఉండదు. దీన్ని ఆసరా చేసుకున్న గుత్తేదారులు, అధికారులు దోపిడీ చేసే ఎత్తుగడ వేశారు. ఎక్కువగా బోర్లు వేయించడం, మరమ్మతులు చేయించడం వంటి పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో గుత్తేదారులున్న ప్రాంతాల్లో పనులకు ప్రాధాన్యం ఇవ్వడం పరిపాటిగా మారింది. ఏటా నిధుల దోపిడీ కోసమే గుత్తేదారులకు దోచిపెట్టే పనిగా అధికారులు పనులు చేపడుతున్నారు.

తాగునీటి పథకాల్లో దోపిడీ పర్వం ఆగడంలేదు. అటు వరదలు వచ్చినా ఇటు మండు వేసవి అయినా గుత్తేదారులకు పంట పండినట్లే. ఏటా ప్రకృత్తి వైపరీత్యాల సమయాల్లో నిధులు వెల్లువలా రావడమే పక్కదారికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎక్కువగా మోటార్లు అమర్చడం, గొట్టపు మార్గాలు, ఇతర మరమ్మతులకు నిధులు వెచ్చిస్తున్నారు. ఈ ఏడాది కూడా బావులు సుమారు 200 , బోర్లు సుమారు 400 తవ్వారు. ఇందులో బావులకు మోటార్లు అమర్చిన దాఖలాల్లేవు. తవ్వకానికి ఎక్కువ మొత్తంలో బిల్లులు పెడుతున్న పరిస్థితి చాలా చోట్ల ఉంది. ఇదే విధంగా నీటి పథకాలకు నాసిరకం మోటార్లను అమర్చుతున్నారు. బిల్లులు మాత్రం పెద్దమొత్తంలో పెడుతున్నారు.

సూళ్లూరుపేట నియోజవర్గంలో ప్రత్యేక మరమ్మతుల పేరిట రూ.42 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో దాదాపు 40 పనులకు అంచనాలు చేపట్టగా అన్ని మరమ్మతులే కావడం గమనార్హం. బోరు పాయింట్‌లు, గొట్టపు మార్గాలు, విద్యుత్తు తీగలు, మోటార్లు అమర్చడం వంటి కార్యక్రమాలే ఇందులో ఉన్నాయి. వీటిని గుర్తుపట్టలేని విధంగా నిధులు స్వాహాచేస్తున్నారు. బోరుపాయింట్‌లలో అమర్చుతున్న మోటార్లు 5 హెచ్‌పీ ఐఎస్ఐ మార్కు గలవి మార్కెట్‌లో రూ. 28 వేలకు దొరుకుతున్నా బిల్లులు చెల్లించే సమయంలో రూ.60 వేలు, రూ. 70 వేలు చెల్లిస్తున్నారు. ఇదే విధంగా గొట్టపు మార్గాల్లో దూరాన్ని తగ్గించి బిల్లులు వేస్తున్నారు. నాణ్యత కలిగిన గొట్టపు మార్గాలు చూపిస్తున్నా లోపాయికారీ ఒప్పందాలతో నాసిరకం పైపులు సరఫరా అవుతున్నాయి. ముందుగా నాణ్యత పరిశీలిస్తున్నట్లు అధికారులు చెబుతున్నా ఎక్కడా ఆ పరిస్థితి లేదు. ఇటీవల నాయుడుపేట మండలంలో గొట్టపు మార్గాలను నమూనా కోసం నాణ్యత ప్రమాణాల అధికారులు విఫల యత్నం చేశారు.

గూడూరు : నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో తాగునీటి పథకాల పునరద్ధరణ, పైపులైన్ల మరమ్మతులు, ఇతర తాగునీటి వసతులకు నిధులు మంజూరు చేశారు. కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరుల్లో 44 పనులకు రూ. 1.03కోట్ల నిధులు మంజూరయ్యాయి.

ఆత్మకూరు : నియోజకవర్గంలో గత ఏడాది కేవలం 12 బోర్లు మాత్రమే ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం వారు వేశారు. సంగం, చేజర్ల, మర్రిపాడు, అనంతసాగరం మండలాలకు రెండు బోర్లు వంతున మంజూరు చేశారు. ఏఎస్‌పేటకు నాలుగు బోర్లు అందుబాటులోకి తెచ్చారు. ఆత్మకూరు మండలానికి ఒక బోరు కూడా ఇవ్వలేదు. కావలి మండలం పెద్దారం, పేపర్లవారిపాలెం, ఆనెమడుగు, సర్వాయపాలెం తదితర ప్రాంతాల్లో వేసిన చేతిపంపుల నుంచి నీరు రావడంలేదు. ఇక్కడ ప్రజలు నీటికోసం నానా తిప్పలు పడుతున్నారు. దగదర్తి మండలం ఎన్టీఆర్ కాలనీలో వేసిన చేతిపంపుపకు బిగించిన హ్యాండిల్ సక్రమంగా పని చేయడం లేదు.


ఈ చిత్రం చూడండి .కావలి మండలం పెద్దారం ఎస్టీ కాలనీలో నీరురాని చేతి పంపు ఇది. గత వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని రెండు చేతిపంపులు వేశారు. నీరుమాత్రం బయటకు రాలేదు. చాలినంత లోతున పైపులు లోపల వేయకపోవడంతోనే నీరు అందించలేని పరిస్థితి ఎదురైందని కాలనీ వాసులు చెబుతున్నారు. నీరు రాక వేసిన చేతిపంపులు నేడు దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.

పనుల పరిశీలన తర్వాతే బిల్లులు

ఆర్వీ కృష్ణారెడ్డి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, నెల్లూరు

వేసవిలో చేపట్టిన పనులను పరిశీలించిన తర్వాతే బిల్లులు చెల్లిస్తాం. బావుల తవ్వకాల్లో అవకతవకలుంటే పరిశీలన చేస్తాం. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో బావుల తవ్వకాలు చేపట్టాం. వాటిల్లో కొన్ని చోట్ల నీరు పడని మాట వాస్తవమే. తాగునీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా ఈ ప్రయత్నాలు చేపట్టాం. గొట్టపు బావులు, మోటార్లు తదితర వాటి నాణ్యత ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం.

సర్వేపల్లి: నియోజకవర్గంలో బోర్ల ఏర్పాటులో అధికారులు, పాలకులు కుమ్మక్కై చేతివాట ప్రదర్శిస్తున్నారు. పొదలకూరు, వెంకటాచలం, మనుబోలు మండలాల్లో అధికంగా బోర్లు వేశారు. జియాలజిస్టుల నివేదికలు తీసుకోకుండానే ఇష్టరీతిలో బోర్లు వేయటం, తరువాత నీరు పడటం లేదని బిల్లులు తీసుకుని చేతులెత్తేయటం సాధారణమైంది. అధికారుల ఉదాసీనత, గుత్తేదారుల స్వార్థం కారణంగా నియోజకవర్గంలో ఈ ఏడాది 70 వరకు కొత్తగా వేసిన బోర్లు ఎలాంటి ప్రయోజనం లేకుండానే ఉన్నాయి.


పొదలకూరు: లింగంపల్లిలో నిరుపయోగంగా ఉన్న బోరు

జిల్లా గృహనిర్మాణ సంస్థ రాష్ట్రంలోనే ప్రథమం

గృహనిర్మాణ సంస్థ పీడీ రామచంద్రారెడ్డి




వేదాయపాళెం(నెల్లూరు), న్యూస్‌టుడే: పేద ప్రజలకు ప్రభుత్వ గృహాలను కట్టివ్వడంలో జిల్లా గృహనిర్మాణ సంస్థ రాష్ట్రంలోనే ప్రథమస్థానాన్ని సాధించిందని ఆసంస్థ జిల్లా పీడీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు వేదాయపాళెం చంద్రమౌళి నగర్‌లోని జిల్లా గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద 2016-17 సంవత్సరానికి ప్రభుత్వం జిల్లాకు 11200 గృహాలను మంజూరు చేయగా వాటిలో 5,172 (46 శాతం) ఇళ్లు పూర్తయ్యాయని, నిర్మాణదశలో ఉన్న మిగిలినవి అక్టోబర్ నెలఖరుకు పూర్తవుతాయన్నారు. ఈ పథకం వందశాతం అమలు తీరుతో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానాన్ని కైవశం చేసుకుందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం జిల్లాకు 3,225 ఇళ్లు మంజూరు చేయగా వాటిని లబ్ధిదారులకు మంజూరు చేశామన్నారు. ఈఎడాది అక్టోబర్ నెలాఖరులోగా ఈ నిర్మాణాలన్నీ పూర్తవుతాయన్నారు. ఎన్టీఆర్ అర్బన్ గృహనిర్మాణ పథకం కింద లబ్ధిదారులు తమ సొంత స్థలంలో గృహాలను నిర్మించుకునేందుకు ప్రభుత్వం జిల్లాకు 1,693 ఇళ్లు మంజూరు చేయగా వాటిలో 1,683 ఇళ్ల (99 శాతం) నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ పథకం అమలులో కూడా జిల్లా గృహనిర్మాణ సంస్థ రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉందన్నారు. 2017-18, 2018-19 సంవత్సరాలకు ఎన్టీఆర్ గ్రామీణ గృహానిర్మాణ పథకం కింద జిల్లాకు 21,381 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వాటిలో ఇప్పటి వరకు 13,714 ఇళ్లను లబ్ధిదారులకు మంజూరు చేశామన్నారు. 2018 మార్చి నెఖరులోగా ఈ గృహాల నిర్మాణం పూర్తిచేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు.

తొలిసారి అవార్డుల ప్రదానం

ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం అమలులో డక్కిలి మండలం మందంజవేసిందని పీడీ అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణాలను కూడా డక్కిలి, పాతరాళ్లపాడు గ్రామాల్లో లేఅవుట్ పద్ధతిలో చేపట్టారు. నీటి వసతి కూడా కల్పించారు. దీంతో డక్కిలి ఎంపీపీ పి.వెంకటరెడ్డి, డక్కిలి జెడ్పీటీసీ ఇ.రామచంద్ర నాయుడు, తోటపల్లి గూడూరు తహసీల్దార్ పుల్లయ్య, డక్కిలి ఎంపీడీవో విజయలక్ష్మిలకు స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ అవార్డులతో సత్కరించారన్నారు.

ఓం నారాయణ ఆదినారాయణ ఓం నారాయణ ఆదినారాయణ ఓం నారాయణ ఆదినారాయణ



గొలగమూడి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి 35వ ఆరాధన మహోత్సవ ఆహ్వానము

2017 ఆగస్టు 18 నుండి 24 వరకు

18.8.2017	శుక్రవారం	ఉ॥ 10 గం॥ రాత్రి 9 గం॥	సర్వభూపాల వాహనసేవ కల్పవృక్ష వాహనసేవ
19.8.2017	శనివారం	ఉ॥ 10 గం॥ రాత్రి 9 గం॥	హనుమంతసేవ చంద్రప్రభ వాహనసేవ
20.8.2017	ఆదివారం	ఉ॥ 10 గం॥ రాత్రి 9 గం॥	చినశేష వాహనసేవ హంసవాహనసేవ
21.8.2017	సోమవారం	ఉ॥ 10 గం॥ రాత్రి 9 గం॥	సూర్యప్రభ వాహనసేవ గజ వాహనసేవ
22.8.2017	మంగళవారం	ఉ॥ 10 గం॥ రాత్రి 10 గం॥	అశ్వవాహనసేవ పెదశేష వాహనసేవ
23.8.2017	బుధవారం	ఉ॥ 10 గం॥ రాత్రి 9 గం॥	సింహవాహనసేవ గరుడవాహనసేవ
24.8.2017	గురువారం	ఉ॥ 10 గం॥ రాత్రి 9 గం॥	రథోత్సవం తెప్ప మహోత్సవం.

24-8-2017 గురువారం ఆరాధన మహోత్సవం

భక్తులెల్లరు పాల్గొని, తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపా కటాక్షములకు పాత్రులు కావలెనని కోరుచున్నాము.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ & మెంబర్ సెక్రటరి

భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమము, గొలగమూడి గ్రామం, వెంకటాచలం (మం), నెల్లూరు. ఫోన్ : 0861 - 2161105.

ఆకలై కొంగు పట్టువారికి అన్నం పెట్టాలయ్యా - ఆపదలో వున్న వారిని ఆదుకోవాలయ్యా

గృహ, వాహన అమ్మకం లేదా కొనుగోలు, ఉద్యోగ, వ్యాపార అవకాశాల కోసం



www.eenaduclassifieds.comలో లాగిన్ అవ్వండి...

ఉచిత ప్రకటన పొందండి

EENADU THE WAY CLASSIFIEDS

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

కావలి

స్థల వివాదం పరిష్కారం

తురిమెర్ల(దగదర్తి), న్యూస్‌టుడే : మండలంలోని తురిమెర్లకు చెందిన యానాదయ్య, తిరిపాలు తదితరుల మధ్య నెలకొన్న స్థల వివాదాన్ని పరిష్కరించి బాటను ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ జయప్రకాష్ తెలిపారు. స్థలం, బాట వివాదంతో యానాదయ్య ఇంటి ముందు తిరిపాలు, ప్రభాకర్ తదితరులు కంప నాటారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వివాదం జటిలం కావడంతో తహశీల్దార్ జయప్రకాష్ స్వయంగా బుధవారం తురిమెర్లకు వెళ్లి ఇరు వర్గాలతో మాట్లాడి స్థల వివాదాన్ని పరిష్కరించి వారికి ఇబ్బంది లేకుండా బాటను ఏర్పాటు చేశారు.

తూకాల్లో పక్కా దగా

కాటాల్లో వెలుగుచూస్తున్న మోసాలు
తనిఖీలు మానుకున్న తూనికలు.. కొలతల శాఖ అధికారులు
నిత్యం నష్టపోతున్న వినియోగదారులు



కావలి చేపలమార్కెట్‌లో ఎలక్ట్రానిక్ కాటా పక్కనే గిన్నెల తక్కెడ ఇలా

ఈ చిత్రం చూడండి.. కావలి చేపలమార్కెట్‌లో ఎలక్ట్రానిక్ కాటా పక్కనే గిన్నెలతో తయారుచేసిన తక్కెడ ఉంది. తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ కాటాను వినియోగించాలన్న అధికారుల ఆదేశాలు అమలుచేస్తున్నట్లే వాటిని పక్కన చూపిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా ప్రతి ఆదివారం వైకుంఠపురం, జెండాచెట్టు కూడలి వద్ద చేపలు, మాంసం విక్రయాల వద్ద మోసాలు చేస్తున్నారు. ఫలితంగా సగటు వినియోగదారుడు విపణిలో ఏదో ఒక విధంగా దగాకు గురవుతున్నాడు. నేటికీ మూతలు, పళ్లేలు, గిన్నెల తక్కెడలతో చేపలు, కూరగాయలు మార్కెట్లో విక్రయాలు జరుగుతున్నాయి.

కావలి, న్యూస్‌టుడే

తూకాల్లో పక్కా మోసాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. బంగారు దుకాణాలు, వేబ్రిడ్జిలు, కిరోసిన్ డీలర్లు, ఎల్‌పీ గ్యాస్ ఏజన్సీలు, ధాన్యం, నూనె మిల్లులు, ఇనుప అంగళ్లు, టింబర్ డిపోలు, పాల ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లు, చేపలు, కోడి మాంసం, వస్త్ర పరిశ్రమలు, దుకాణాలు, గోదాములు, నోట్‌బుక్స్, మినరల్‌వాటర్, ఐస్‌క్రీంలు, శీతల పానీయాలు, తినుబండారాల దుకాణాలు, సిగిరెట్స్, రసాయన ఎరువుల దుకాణాలు, ఆటో స్పేర్ మీటర్స్, రెడీమెడ్ వస్త్ర దుకాణాలు, స్టీల్ ఉత్పత్తులు, ఇలా ప్రతిరంగంలో తూనికల కొలతల శాఖ తనిఖీలు నిర్వహించాలి. కాటాలతో మోసం జరుగుతుందని ఎలక్ట్రానిక్ కాటాలనే ఉపయోగించాలన్న తూ.కొ.శాఖ అధికారుల ఆదేశాలు కొందరికి వరంలా మారాయి. తూకాల్లో అక్రమాలకు పాల్పడేవారికి ఈ కాటాలు సులభంగా మారాయి. ఏమాత్రం తనిఖీలు లేకపోతే.. ఎలక్ట్రానిక్ కాటాలతోనూ దగా చేస్తున్నారు. అరిగిన తూకం రాళ్లు, అనుమతులు లేని తూకం రాళ్లు, ఎలక్ట్రానిక్ కాటాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారం జోరుగా సాగుతోంది. నాణ్యతలేని దుస్తులు అమ్ముతున్నారు. ఎలాంటి అనుమతులు లేని రూ.3 లకే సిగరెట్ ప్యాకెట్లు, నాసిరకం చెప్పులు అమ్మకాలు సాగుతున్నాయి. 25 కిలోల బియ్యం బస్తాలంటున్నా.. అందులో 23 కిలోలు మాత్రమే ఉంటున్నాయి. చేపలు, కూరగాయలు, మాంసం దుకాణాల్లోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోంది.

ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమాలను అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. వివరణ కోరేందుకు కావలి లీగల్ మెట్రాలజీ అధికారిని ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

ఈ చిత్రం చూడండి కావలి పట్టణంలోని ఒక బియ్యం దుకాణంలో బియ్యం బస్తాల్లో బియ్యాన్ని కల్తీచేయడం, తక్కువచేయడం చేసి తూకం వేశాక అక్కడే బస్తాలు కుట్టే మిషన్‌తో కుట్టువేస్తూ మాయచేస్తున్నారు. బియ్యం బస్తాలు రంగు రంగులుగా ఎంతో అందంగా ముద్రించి వాటిల్లో 23 కిలోలు మాత్రమే నింపి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇవేవీ చూడని విని యోగదారుడు మోసానికి గురవుతున్నాడు.



బియ్యం దుకాణంలో కాటా, బస్తాలు కుట్టేమిషన్

ఈ చిత్రం చూడండి.. ఇదీ కావలిలోని తూనికల కొలతల కార్యాలయం(లీగల్‌మెట్రాలజీ). ఇక్కడి ఇన్‌స్పెక్టర్ 2013లో బదిలీపై వెళ్లారు. ఇప్పటివరకు ఎవరిని నియమించలేదు. నెల నెల రూ. వేలల్లో చెల్లిస్తున్నా కార్యాలయం ఎప్పుడూ మూతపడే ఉంటుంది. ఇక్కడ నియమించే ఇన్‌ఛార్జి అధికారులు ఎప్పుడు వస్తారో రారో తెలియదు. దిన ప్రతికల్లో పడగానే నానా హడావిడిచేసి వెళుతున్నారు. ఇంకా శాంపిల్‌పేరుతో అనేక దుకాణాల్లో వస్తువులను జీపు నిండా వేసుకుని పోతున్నారన్నా విమర్శలు ఉన్నాయి.

కావలిలో మూతపడ్డ తూనికలు కొలతల కార్యాలయం



కాపు సామాజిక వర్గ నాయకుల హర్షం

దగదర్తి, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని కాపు సామాజిక వర్గానికి విద్య, ఉపాధి రంగాలలో రాజకీయాలకు అతీతంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం పట్ల జిల్లా కాపు సామాజిక వర్గ నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, మండల కాపు నాయకులు యలమందయ్య, నరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని మంత్రి వర్గ సమావేశంలో ఆమోదించేలా చర్యలు తీసుకుంటామని చెప్పినట్లుగా వారు తెలిపారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో కాపు సామాజిక వర్గానికి విద్య, ఉపాధి రంగాలలో తగిన అవకాశాలు లభిస్తాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాపు సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



సన్మానం చేస్తున్న ఉపాధ్యాయులు

సర్వాయపాలెం(కావలి గ్రామీణం), న్యూస్‌టుడే : ఉపాధ్యాయవృత్తికి వన్నెతెచ్చి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి నుంచి అవార్డు తీసుకున్న సర్వాయపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి సత్యనారాయణను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎ. సత్యనారాయణ, సంపత్‌కృష్ణ, వెంకటేశ్వర్లు, తిరుపతి నాయుడు, రామారావు, నాగరాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునరుద్ధరణ పూజలు

ఇస్కపల్లి(అల్లూరు), న్యూస్‌టుడే : అల్లూరు మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో శివాలయం పునరుద్ధరనకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి. సుమారు రెండు వందల సంవత్సరాల కాలం నాటి ఆలయానికి పునరుద్ధరణ పనుల్లో భాగంగా నూతన నిర్మాణం చేసేందుకు అవసరం అయిన పూజలు, హోమాలు జరిగాయి. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులకు ఆలయాలు నిర్మాణ కార్యక్రమంలో భక్తులు పాల్గొని సంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించారు. రామవస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, వైసీపీ ఎస్సీ సెల్ ఛానల్.2 అధ్యక్షుడు బీద గిరిధర్, భక్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న అర్చకులు

మండలంలో చిరుజల్లులు

అల్లూరు, న్యూస్‌టుడే : అల్లూరు మండలంలో బుధవారం చిరుజల్లులు కురిశాయి. నార్తుమోపూరు ప్రాంతంలో ఎక్కువగా వర్షం ఉంది. అల్లూరు, అల్లూరుపేట ప్రాంతాలలో తక్కువగా ఉంది. మండలంలో గత నాలుగు రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు రాకపోకపోవటంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణభగవానుని గ్రామోత్సవం

దగదర్తి, న్యూస్‌టుడే: దగదర్తిలోని దుర్గాభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు బుధవారంతో ముగిశాయి. ఆలయంలో ఏర్పాటు చేసిన కృష్ణభగవానుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. గ్రామోత్సవంలో మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని భజనలు చేశారు.

చిల్లకర్ర వేలంతో రాబడి

కలిగిరి, న్యూస్‌టుడే: కావలిముస్సాపురం చెరువులోని చిల్లకర్రకు రెండోసారి నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.43.60 లక్షలు ధర పలికింది. కావలి ముస్సాపురం చెరువులోని, చెరువుకట్టపై ఉన్న చిల్లకర్ర, కంపచెట్లకు బుధవారం కలిగిరిలోని జలవనరులశాఖ కార్యాలయంలో బహిరంగ వేలం స్థానిక ఏఈ ఎ.రమేష్ ఆధ్వర్యాన నిర్వహించారు. ముందుగా ఇరిగేషన్ డీఈ సి.రవికుమార్ వేలం విధానాలను వ్యాపారులకు, రైతులకు వివరించారు. 9 మంది వేలంలో పాల్గొనేందుకు ధరావతు చెల్లించారు. అనంతరం ఏఈ రమేష్ ప్రభుత్వ ధర రూ.10 లక్షలుగా ప్రకటించి వేలం ప్రారంభించారు. రూ.13 లక్షల నుంచి ప్రారంభమైన వేలం ప్రక్రియ సుమారు గంట సమయం సాగి చివరకు మాలెపాటి వెంకటేశ్వర్లు రూ.43.60 లక్షలకు వేలంలో చిల్లకర్రను పాడుకున్నారు. ఏఈ రమేష్ మాట్లాడుతూ వేలంలో వచ్చిన రూ.43.60 లక్షలను సాగునీటి సంఘం ఖాతాలో జమ చేస్తామన్నారు. పైసా వృథా కాకుండా చెరువు అభివృద్ధికి ఖర్చు చేయిస్తామన్నారు. పూర్తిస్థాయిలో నిధులను చెరువు అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. ఈ నిధులతో చెరువు రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షుడు ఎన్.సుబ్బానాయుడు, తెదేపా నాయకులు శిద్దెలనాయుడు, జనార్దన్‌నాయుడు, కావలి ముస్సాపురం రైతులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

కావలి

మానస : ఫిదా
లత : లై
స్రవంతి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి

రోడ్లు సరే.. కాలువలు ఎప్పుడు?

అల్లూరు, న్యూస్‌టుడే : కాలనీలో ప్రాంతాలతోపాటు మండల కేంద్రాలలో ఉండే వీధులకు సిమెంటు రోడ్ల నిర్మాణం వేగవంతంగా సాగింది. వీధులకు సిమెంటు రోడ్ల సౌకర్యం వచ్చిందనేగానీ ఇరువైపులా వర్షపునీటితో పాటు మురుగునీరు పోయేందుకు అవసరం అయిన కాలువలు నిర్మాణం జరగలేదు. దీంతో కాలనీలో ప్రాంతాలు ముంపునకు గురి అయ్యే ప్రమాదం ఏర్పడింది. అల్లూరు మండలంలో ఉపాధిహామీ నిధులు పంచాయతీల నిధులతో పాటు ఇతర గ్రాంటులతో అల్లూరు మండలంలో సుమారు 15 కిలోమీటర్లు సిమెంటు రోడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. తాజాగా మరో 15 కిలోమీటర్లకు అనుమతులు వచ్చాయి. సిమెంటు రోడ్లు నిర్మాణం జరిగినా ఇరువైపుల అవసరం అయిన కాలువలు లేకపోవటంతో కాలనీలో ప్రజలు అందోళన చెందుతున్నారు. వర్షపునీరు వస్తే బయటకు పోయే సౌకర్యం ప్రస్తుత పరిస్థితుల్లో లేదు. అల్లూరు మండలంలో ముంపు కాలనీలో ఎక్కువగా ఉన్నాయి. ఇందులో చెరువులో సంఘం, బి.సి.కాలనీ, నార్తుమోపూరులో గిరిజనకాలనీ, సింగపేట తదితర ప్రాంతాలలో ఉన్నాయి. ఈ ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు కావటంతో వర్షపు నీరు బయటకు పోయేందుకు అవసరం అయిన ఏర్పాట్లు అతి తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం కొత్తగా వేసిన రోడ్లు కారణంగా ఈ ఇబ్బందులు ఎక్కువ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గృహాల్లో చేరిన వర్షపు నీరు రోడ్లు అడ్డుగా ఉండటం వల్ల బయటకు పోయేందుకు ప్రతికూలంగా ఉంది. ఇందువల్ల ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. మండలంలో ఆగస్టు నుంచి డిసెంబరు మాసం వరకు వర్షాలు ఎక్కువగా ఉంటాయి. చింతగుంట, ఉడ్‌హౌస్‌పేట, చాకిరేవుగుంట తదితర ప్రాంతాలలో వరదలు వచ్చే అవకాశం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతాలలో వరదలు వస్తున్నాయి. ఈ ప్రాంతాలలో పరిస్థితులు విషమించే ప్రమాదం ఉంది. సిమెంటు రోడ్లు నిర్మాణం పూర్తి అయిన ప్రాంతాలలో ఇరువైపులా కాలువలు నిర్మాణం చేసేందుకు అవసరం అయిన స్థలం లేకుండా ఉంది. ఇందువల్ల కాలువలు నిర్మాణం ఇక్కడ ప్రతికూలమే. సిమెండు రోడ్లు వేసిన ప్రాంతాలలో వర్షపు నీరు పోయేందుకు అవసరం అయిన కాలువల నిర్మాణం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఎ.ఇ బాలాజీసింగ్‌ను వివరణ కోరగా నార్తుమోపూరు గ్రామంలో ఇరువైపు కాలువల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని మిగిలిన వాటికి పంపుతామని చెప్పారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9652223578 8008535369
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచిన వారు ఈనాడు ఏజెంటును సంప్రదించండి లేదా ఈ నెంబరుకు ఫోన్ చేయండి 8008513290
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గం॥ నుండి సా॥ 5.30 గం॥ వరకు

కావలి

వేరుసెనగ రైతుల ఆవేదన

బిట్రగుంట, న్యూస్‌టుడే : బోగోలు మండలంలో బుధవారం రాత్రి 7గంటల నుంచి గాలులు ఒక మోస్తరు భారీ వర్షం కురిసింది. వేరుసెనగ రైతుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. కల్లాల్లో ఉన్న వేరుసెనగ కాయలు తడవకుండా భద్రపరచుకునేందుకు ఒక్క పెట్టున పరుగులు పెట్టారు. బాడుగ పట్టాలకు గిరాకీ పెరిగింది. పొలాల్లో ఉన్న వేరుసెనగ ఓదెలు తడిచాయని అన్నదాత తలపట్టుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది.

అతి తక్కువ ఖర్చుతో...
స్వదేశాగమనము, విదేశీయానం,
వివాహ వార్షికోత్సవం, షష్టిపూర్తి, ప్రకటనలు ఇప్పుడు ఈనాడులో
అతి తక్కువ ఖర్చుకే. ప్రకటనలకు సంప్రదించండి.
80080 01790
80087 09912
Note: ప్రకటనపై 5% GST వర్తించును.

బిలకూటక్షేత్రంలో కృష్ణాష్టమి వేడుకలు

కొండబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే : బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీసంతానగోపాలకృష్ణస్వామి ఆలయంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. గర్భగుడిలో వేంచేసి ఉన్న శ్రీసంతాన గోపాలకృష్ణస్వామి అమ్మవార్లకు కనువిందుగా పూలంగిసేవ చేశారు. ఆలయ ప్రధానార్చకులు వేదగిరి లక్ష్మీనరసింహాచార్యులు, వేదగిరి కల్యాణస్వామి శాస్త్రోక్తంగా విశేష పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల వృత్తాంతాన్ని వివరించారు. సాయంత్రం ఆరుగంటలకు శ్రీసంతానగోపాల కృష్ణస్వామి, రుక్మిణి దేవి, సత్యభామ అమ్మవార్ల ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఊరేగింపుగా కొండ దిగువున ఉన్న నాలుగు కాళ్ల మండపం వద్ద ఉంచారు. దర్శించుకున్న భక్తులకు అర్చకులు ప్రసాదాలు పంపిణీ చేశారు. యువత ఉత్సాహంగా ఉట్టికొడుతూ సంప్రదాయాలకు పెద్దపీట వేశారు. ఉభయకర్తలుగా రావి పెంచలయ్య, రావి ప్రభయ్య, రావి నరసయ్య కుమారులు పవన్, ప్రత్యూష్, రావి సుబ్బయ్య తదితరులు వ్యవహరించారు.



ఉత్సాహంగా ఉట్టికొడుతున్న యువకులు



భక్తులకు దర్శనమిచ్చిన శ్రీసంతాన గోపాలకృష్ణస్వామి

ఘనంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు

పాతవూరు(కావలి పట్టణం), న్యూస్‌టుడే : కావలి పట్టణం పాతవూరులోని కృష్ణమందిరం వద్ద మంగళవారం రాత్రి జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పుర వీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. బొంతా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడిని అలంకరించారు. స్వామి దర్శించుకునేందుకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వాహనం వస్తున్న స్వామి వారి వారి ఇళ్లముందు వచ్చేసరికి కొబ్బరికాయలుకొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. డప్పుల వాయిద్యాల మధ్య ఊరేగింపులో యువత అధికంగా పాల్గొని నృత్యాలు చేశారు.

నగదు ప్రోత్సాహకాల అందచేత

చెన్నారాయునిపాళెం(బిట్రగుంట), న్యూస్‌టుడే: బోగోలు మండలం చెన్నారాయునిపాళెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటైన కార్యక్రమంలో గత ఏడాది పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కోట వెంకారెడ్డి సోదరులు నగదు ప్రోత్సాహకాలు అందించారు. ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రథమంగా నిలిచిన ఎం.అజయ్‌కుమార్, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎం.ద్రాక్షాయని, మూడో స్థానంలో డి.వాసు, ఎల్.మేఘన, మౌనిక అనే విద్యార్థులు పాయింట్లు సాధించారు. వారికి ఏటా మాదిరిగా కోట వెంకారెడ్డి సోదరులు ఆర్థిక సాయాన్ని అందించారని ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాసులు వెల్లడించారు.

మళ్లీ బస్సుల రాకపోకలు

కావలి, న్యూస్‌టుడే: కావలి పట్టణం పెద్దపవని బస్టాండ్‌కు బుధవారం నుంచి ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. 'కూడళ్లకు రాని బస్సులు' అన్న కథనం శనివారం 'ఈనాడు'లో ప్రచురితం అయిన విషయం తెలిసిందే. స్పందించిన డిపో మేనేజరు వై.సుష్మ ఆ ప్రాంత వ్యాపారులు, ప్రయాణికుల అభ్యర్థన మేరకు బస్సులు పంపించారు. బస్టాండ్‌లో అధికంగా ఆటోలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారని దీంతో నష్టాలకు బస్సులు తిప్పాల్సివస్తుందని డిపో మేనేజరు ఆమెను కలసిన వ్యాపారులు, ప్రయాణికులు, నాయకులకు తెలపడంతో స్పందించిన తెదేపా కావలి పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా, తెదేపా నాయకులు జెట్టి శేషారెడ్డి, గుత్తికొండ కిషోర్, ద్రోణాదుల వెంకట్రావు, రవ్వా సుబ్బారావు, నారాయణ, కుమార్ ఆ ప్రాంత వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఇక్కడ నిలిచే బస్సుల్లోనే ప్రయాణికులు ఎక్కేలా చూడాలని సూచించారు. రెండు నెలల కిందట పెద్దపవని బస్టాండ్ వద్ద వంతెన నిర్మాణం చేపట్టారు. దీంతో బస్టాండ్‌కు బస్సులు వచ్చేందుకు అవకాశం లేకుండా ఉండింది. పనులన్ని పూర్తి అయినా బస్సులను బస్టాండ్ నుంచి తిప్పకపోవడంతో కొండాపురం, పెద్దపవని ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. పలుసార్లు నాయకులు, వ్యాపారులు డిపో మేనేజరును కోరినా బస్టాండ్‌లో ప్రయాణికులంతా ఆటోల్లో వెళుతున్నారని తమ బస్సులు ఖాళీగా తిరుగుతున్నాయని బస్సులు పంపేదిలేదని చెప్పారు. ఎట్టకేలకు బస్సులు పంపించడంతో అందరు హర్షం వ్యక్తం చేశారు.



పెద్దపవని బస్టాండ్ వద్ద బస్సు ఎక్కుతున్న ప్రయాణికులు

హడలెత్తిస్తున్న ఎండలు

కావలి పట్టణం, న్యూస్‌టుడే: భానుడు బుధవారం భగ్గుమన్నాడు. ఉదయం 7గంటలకే ఎండ తీవ్రత ప్రారంభమైంది. మధ్యాహ్నం సమయంలో పట్టణంలో రాకపోకలు చేసే పాదచారులు ఎండ తీవ్రతకు హడలిపోయారు. ముసుగులు వేసుకుని తిరగాల్సిన పరిస్థితి ఎదురైంది. వంతెన కూడలిలో బస్సులు ఎక్కే ప్రయాణికులు ఎండలోనే నిలబడాల్సిన పరిస్థితి ఎదురైంది. సాయంత్రంగా వాతావరణం చల్లబడడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.



నిర్మానుషంగా మారిన వంద అడుగుల రోడ్డు



బస్సు ఎక్కేందుకు ఎండతాకిడికి తట్టుకోలేక ఇలా నెత్తిన టవళ్లు

గొర్రెల దొంగల అరెస్టు

అల్లూరు, న్యూస్‌టుడే: అల్లూరు మండలం నార్త్‌ఆములూరు గ్రామంలో గొర్రెలు చోరీకి సంబంధించి ముగ్గురిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై వీరేంద్రబాబు బుధవారం తెలిపారు. వీరిలో బుచ్చిరెడ్డిపాలెం శాంతినగర్‌కు చెందిన నారాయణ, సురేంద్ర, ఉపేంద్ర అలియాస్ ధోనీలున్నారు.

క్రీడాకారుడికి ప్రశంసలు

కావలి, న్యూస్‌టుడే: కావలి పట్టణం సెంటన్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న డి.ఆషీష్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా జట్టుకు ఎంపికవడంపై రాజధాని నిర్మాణ కమిటి సభ్యుడు బీద మస్తాన్‌రావు బుధవారం ఆ బాలుడిని అభినందించారు. క్రీడా ప్రతిభతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇందుకు తన సహకారం ఉంటుందని ఆ బాలుడికి తెలిపారు. అనంతపురంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరిగుప్తా, కోశాధికారి రవ్వా సుబ్బారావు, ఉపాధ్యక్షులు ద్రోణాదుల వెంకట్రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ చక్రపాణి, అధికార ప్రతినిధి జి.వెంకటేశ్వరరావు, 8వ వార్డు ఇన్‌ఛార్జి ఖమర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారుడు డి.ఆషీష్‌ను అభినందిస్తున్న బీద

శ్రీకామాక్షితాయి మల్లేశ్వరస్వాముల విగ్రహ ప్రతిష్ఠ

బోగోలు, న్యూస్‌టుడే: బోగోలు రైల్వేగేటు సమీపంలో శ్రీవీరాంజనేయస్వామి వీధిలో నూతనంగా జీర్ణోద్ధరణ జరిగిన ఆలయంలో శ్రీకామాక్షితాయి సమేత మల్లేశ్వరస్వామి, గణపతి, సుబ్రమణేశ్వరస్వామి, నందీశ్వర, నవగ్రహ, శిఖర కలశములు, ధ్వజస్తంభం ఏర్పాటు వైభవంగా జరిగింది. బుధవారం ఆగమ పండితులు విగ్రహప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు నయనానందంగా జరిపారు. ఆలయం శివనామస్మరణలతో మార్మోగింది. సాయంత్రం శివపార్వతుల శాంతి కల్యాణ మహోత్సవం కనులపండుగగా జరిగింది. ఆలయ ధర్మకర్త లంకా రాధాకృష్ణయ్యనాయడు-వరలక్ష్మీ వారి కుటుంబ సభ్యులు, పలువురు ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



ధ్వజస్తంభం పూజల్లో పాల్గొన్న భక్తులు



శివపార్వతులకు కల్యాణం జరిపిస్తున్న దృశ్యం

SPOKEN ENGLISH COACHING
Spoken English - ఆంగ్ల బాషను 40 రోజులలో మాట్లాడండి. మీ Communication Skills అభివృద్ధి చేసుకోండి.
వివరములకు
డి.వి.నాగరాజ శర్మ
కావలి. Cell: 94923 39160



Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఏకీకృత సర్వీసు రూల్స్‌లో మున్సిపల్ టీచర్లను చేర్చాలనే ఫ్యాప్టో ఏకపక్ష నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం నుంచి వారం రోజుల పాటు సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు టి.సురేష్‌బాబు తెలిపారు. మున్సిపల్ టీచర్లను ఏకీకృత సర్వీసు రూల్స్‌లో కలపాలనే డిమాండ్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి సంతకాల సేకరణ చేయాలని ఎంటీఎఫ్ఏపీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకుందన్నారు. డీఎంఏ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి ఎవరూ హాజరు కావద్దని పిలుపునిచ్చారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS





REAL ESTATE

SHOP FOR SALE

నార్త్‌రాజుపాళెం సెంటర్‌లో వ్యాపారానికి అనువుగా ఉండే భవాని కాంప్లెక్స్‌లోని షాపులు మొత్తం / విడిగా అమ్మబడును. ✆ 89850 14255, 89781 19854

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/w 5 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే

వివరాలకు..

నెల్లూరు 80085 13290, 80085 97618
గూడూరు 80087 09910
సూళ్ళూరుపేట 90007 66031
నాయుడుపేట 80085 10776
వెంకటగిరి 80087 09910
కావలి 80080 01790, 80087 09912
ఆత్మకూరు 80087 09727
ఉదయగిరి 80085 51256

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS

SSC, ఇంటర్, డిగ్రీ P/F అయిన 15 మంది యువకులకు ఉద్యోగాలు, మంచి జీతం, వసతి కలదు. వయస్సు: 28 సం॥ లోపల. ✆ 81431 90435

సత్యంస్ సెలబ్రేషన్ & ఏజెన్సీ నందు కంప్యూటర్‌లో SAP అనుభవం కలిగిన వారు (M/F) మరియు క్లర్క్ (F) కావలెను. సంప్ర॥ 88855 56591

BUSINESS SERVICES

BUSINESS OFFER

Data Entry new Project available with High Payout & Long Term Contract Min 5- Systems & Office setup Mandatory ✆ 9515098715.

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే - మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥ప్రై॥ ✆ 97059 29922.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9652980056

HOME NEEDS

PEST CONTROL

హైదరాబాద్ పెస్ట్ కంట్రోల్ ISO సర్టిఫైడ్ & లైసెన్స్ కలిగిన ఏకైక సంస్థ చెదలు, బొద్దింకల శాశ్వత నివారణకు సంప్రదించండి. అభిరామ్ హోటల్ దగ్గర, నెల్లూరు. ✆ 0861-6457775, 90005 51888

MARRIAGE SERVICES

బ్రాహ్మణ వధూవరుల తాజా జాబిత: అన్ని వయసుల వారికి, అన్ని శాఖలవారికి తెలుగులో ముద్రించబడినది. సంప్ర సెల్: 9966250595.

PERSONAL INT. COURSES

TAILORING

మీకు టైలరింగ్ వచ్చా అయితే మీ ఇంటి వద్దే ఉంటూ టైలరింగ్ చేసుకొనే అవకాశం కల్పిస్తుంది మా ఫ్యాక్టరీ. ✆ 94406 40514, 0861-2330514

REAL ESTATE

PLOT FOR SALE

90 వేలకే ప్లాట్ ఇంటర్నేషనల్ స్టేడియం నగరవనం, ఇండస్ట్రియల్ పార్క్ అతి దగ్గరగా ప్లాట్స్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & ఫ్రీ, EMI సౌకర్యం ఈ నెల ఆఖరు వరకు మాత్రమే. ✆ 88850 81116

TO-LET

నెల్లూరు బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్స్ దగ్గర 3 బెడ్‌రూమ్, ఫస్ట్‌ఫ్లోర్ హౌస్ బాడుగకు కలదు. సంప్రదించండి. ✆ 92482 10969

JOBS

Wanted Faculties for MS-Office, DTP, Tally, C & C++, DOTNET, Testing & All Engineering Topics. Contact: with Resume: CAT COMPUTER POINT, Near, VRC. ✆ 2306523, 6452904

కనకదుర్గ ఫైనాన్స్ నందు పనిచేయుటకు అనుభవం ఉన్న క్యాషియర్, ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. (M/F). ✆ 96526 70022, 99511 44304

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

Wanted Instructors for Electrician, Electronics, Diesel Mechanic, Fitter Trade. Qly: B.Tech. 91601 00001, 91601 20001

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

ప్రముఖ బ్రాండ్ FMCG కొరకు ప్రాంతాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 99594 57179

Immidiatly Joining ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన Manager కావలెను. అనుభవం బట్టి జీతం + ఇన్సెంటీవ్స్ ఇవ్వబడును. మీ బయోడేటాను. marstn2eat@gmail.comకు పంపగలరు. ✆ 90008 51238

స్కూల్ వ్యాన్‌కి అన్ని అర్హతలు కల్గిన డ్రైవర్ & క్లీనర్, ఆయా, వంటమనిషి, LKG to IInd Class Lady టీచర్స్ కావలెను. U.N.R.School. నవాబుపేట. ✆ 99896 86189

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

జిల్లా నుంచి హజ్ యాత్రకు 137 మంది

నెల్లూరు(సంక్షేమం), న్యూస్‌టుడే: హజ్ యాత్ర... ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే యాత్ర. సౌదీ అరేబియాలోని మక్కా-మదీనా ప్రాంతాలకు ముస్లిం చేసే యాత్రే హజ్. జిల్లాలోని ముస్లిం సోదరులు విడతల వారీగా యాత్రకు బయలు దేరుతున్నారు. ఈ సారి ప్రభుత్వం తరపున 137 మంది జిల్లా నుంచి వెళుతుండగా, ప్రైవేటుగా మరో 40 మంది వరకు ఈ యాత్ర చేయనున్నారు. అంచంచల భక్తి విశ్వాసంతో తరలి వెళ్లే భక్తులు హజ్‌యాత్రలో 'కాబా' గృహాన్ని దర్శించడమే అత్యంత ప్రధాన ఘట్టం. ఇస్లామియా బోధనలను వ్యాప్తి చేసేందుకు మక్కాలో ప్రవక్తలు హజరత్ ఇబ్రహీం, హజరత్ ఇస్మాయిల్ 'కాబా'ను నిర్మించారు. అరబిక్ క్యాలెండర్ ప్రకారం జిల్‌హజ్ నెలలోనే ఈయాత్ర ఏటా జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఈ యాత్రకు వస్తారు. భక్తుల నియంత్రణ కోసం ప్రతి దేశం నుంచి ఎంత మంది రావచ్చో ఏటా సౌదీ అరేబియా పాలకులు నిర్ణయిస్తారు. యాత్రకు సన్నహాలు మాత్రం కనీసం ఆరు నెలల ముందు నుంచే ఆరంభమయ్యాయి. ఈయాత్ర 40 రోజుల పాటు ఉంటుంది. జిల్లా నుంచి ఈనెల 17వ తేదీ హజ్ కమిటీ కేటాయించిన 137 మంది హైదరాబాదుకు తరలి వెళుతున్నారు. అలాగే ప్రైవేట్ ట్రావెల్ ద్వారా చెన్నై, హైదరాబాద్, ముంబాయి తదితర ప్రాంతాల నుంచి బయలు దేరి వెళ్తున్నారు.



నగరంలో హజ్‌యాత్రికులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హజ్ హౌస్‌లో అవగాహన

హజ్ యాత్రకు జిల్లా నుంచి గురువారం బయలుదేరి హైదరాబాదుకు వెళ్లనున్నారు. అక్కడ హజ్ హౌస్‌లో అవగాహన కల్పించి 19న విమానంలో బయలుదేరనున్నారు. హజ్‌హౌస్‌లోనే యాత్రికులకు యాత్ర గురించి శిక్షణ ఇస్తారు. ఇక్కడే వైద్య పరీక్షలు, ఇమిగ్రేషన్, కస్టమ్స్ తనిఖీల వంటి అంశాలను హజ్ కమిటీ పర్యవేక్షిస్తుంది. ప్రయాణానికి ముందే టీకాలు ఉచితంగా వేస్తారు. యాత్రికులంతా హజ్ హౌస్‌కు చేరితే అక్కడ్నుంచి విమానాశ్రయానికి వారే పంపుతారు. యాత్రికులకు సహాయంగా వలంటీర్లు ,గైడ్‌లను అందుబాటులో ఉంచుతారు. ప్రతి యాత్రికుడికి కవర్ నంబర్లు, గుర్తింపు కార్డులు ఇస్తారు. మక్కా, మదీనాకు వెళ్లిన తరువాత విడిది ఏర్పాట్లు, అవసరమైన మందులు ఇస్తారు. తిరుగు ప్రయాణం టిక్కెట్టు కూడా ముందుగానే తీసి అందిస్తారు. అలాగే ఆదేశ కరెన్సీ రూ. 2100 రియాల్ ప్రభుత్వం తరపున యాత్రికులకు హజ్‌హౌస్‌లో అందచేస్తారు. నగరంలోని జమియా నూరల్ హుదా అరబిక్ కళాశాలలో హజ్‌యాత్రపై మూడు సార్లు యాత్రికులు అవగాహన తరగతులు నిర్వహించారు. పలు మదర్సాలలో, మసీదుల్లో అవగాహన కార్యక్రమాలు, వ్యాక్సినేషన్ అందించారు. హజ్ యాత్రికుడు 35 కేజీల వరకు సామగ్రి తీసుకెళ్లవచ్చు. ప్రార్ధనలకు జానీవాజ్‌లు, పడుకోవడానికి సాపలు, దుప్పట్లు, అక్కడ వంటకు కావాల్సిన బియ్యం తీసుకెళ్తుంటారు. అయితే వీటికి ప్రత్యేక ప్యాకింగ్ ఉండాలి. అక్కడ భారతీయ హోటళ్లు కూడా ఉంటాయి.



మనకు అదనంగా ఖర్చు చేయాలంటే సౌదీలో పలు చోట్ల నగదు మార్పిడి కేంద్రాలు ఉంటాయి.

తిరుగు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

తిరుగు ప్రయాణంలో కూడా 45 కిలోల బరువు గల సామగ్రి వరకే అనుమతి ఉంటుంది. అదనంగా జమ్‌జమ్ పవిత్ర నీరును తీసుకెళ్లేందుకు వీలు కల్పిస్తారు. ఈ నీటి క్యాన్‌ను మొత్తం ల్యామినేషన్ చేయించాలి. లేకుంటే విమానంలో అనుమతించరు.

యాత్రికుల కోసం పటిష్ఠ చర్యలు

మహమ్మద్ ఇలియాజ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు



హజ్‌యాత్ర ప్రభుత్వం తరపున చేసే వారి కోసం పటిష్ఠ ఏర్పాట్లు చేశాం. యాత్రికులకు ఇబ్బంది లేకుండా గైడ్ల ఏర్పాటు చేయడం, వసతులు కల్పించడం అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. యాత్ర ఈనెల 19న ప్రారంభమై సెప్టెంబరు 26తో ముగిస్తుంది.



ఆలయంలో శ్రీల ప్రభుపాద స్వామికి క్షీరాభిషేకం

ఇస్కాన్‌లో ఘనంగా నందనోత్సవం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఇస్కాన్ మందిరంలో బుధవారం ఘనంగా నందనోత్సవ వేడుకలు జరిగాయి. శ్రీకృష్ణాష్టమి తరువాతి రోజు నందనోత్సవాన్ని శీల ప్రభుపాదులవారి జయంతిగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా జరిగిన ఈ కార్యక్రమాలలో భాగంగా అభిషేకాలు విశేషంగా నిర్వహించారు. కమనీయ అలంకారంలో కృష్ణ, సుభద్ర, బలదేవులు భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు భజనలు చేసి ప్రత్యేక హారతులను దర్శించుకున్నారు. మందిర అధ్యక్షుడు సుకదేవ స్వామి భక్తులకు ఉపదేశాన్ని అందించారు. శీల ప్రభుపాదలవారి విగ్రహానికి ప్రత్యేక అలంకారం నిర్వహించారు. డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.



నగరంలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

వర్షం.. ఉపశమనం!

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగరంలో బుధవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. గత రెండు రోజుల నుంచి కాస్తున్న ఎండలు, వేడిగాలులతో ఉక్కిరిబిక్కిరవుతున్న నగరవాసులు ఒక్కసారిగా చల్లటి గాలులు వీయడంతో ఉపశమనం పొందారు. వర్షంలో తడుస్తూనే తమ పనులను పూర్తి చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజీల్లో సిల్టు కారణంగా వర్షం నీరు, మురుగునీరు రోడ్లపై ప్రవహించింది. రోడ్లపై చేరిన నీటితో ద్విచక్రవాహనదారులు అవస్థలకు గురయ్యారు.

కిలిమంజారోపై మువ్వెన్నెల రెపరెపలు

కొడవలూరు, బుచ్చిరెడ్డిపాళెం- న్యూస్‌టుడే: ఆఫ్రికా ఖండంలో పెద్దదైన కిలిమంజారో శిఖరాన్ని బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన కోరికల వెంకట సూర్యప్రకాష్ మంగళవారం ఆగస్టు 15న సందర్భంగా అధిరోహించి చరిత్ర సృష్టించారు. ఆయన మనదేశ జాతీయ పతాకాన్ని కీలుమంజారో శిఖరంపై ఎగురవేశారు. ఈ నెల మొదటి వారంలో పెనుబల్లి నుంచి బయలుదేరి వెళ్లారు. సాధారణంగా ఇతను పర్వతారోహకుడు. బుచ్చిరెడ్డిపాళెం మండలానికి చెందిన పలువురు స్నేహితులు, బంధువులు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. శిఖరం సముద్ర మట్టం నుంచి 5,895 మీటర్ల ఎత్తున ఉన్నట్లు తెలిపారు. శిఖారాన్ని ఎక్కేందుకే అక్కడికి వెళ్లారు. తల్లి శేషమ్మ గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తున్నారు. పలువురు స్నేహితులు ఆయనను అభినందించారు.



పర్వతారోహణలో వెంటకసూర్యప్రకాష్

వర్షాలు అడపాదడపా కురుస్తున్నాయి. జిల్లాలో పలుచోట్ల ర.భ శాఖ రోడ్లపై ఏర్పాటుచేసిన వంతెనలు ,చప్టాలు, బ్రిడ్జిలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఏక్షణాన కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కాలంచెల్లిన వంతెనలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు అటువైపుగా కన్నెత్తిచూడటంలేదు. రహదారుల నిర్మాణానికి రూ.వేల కోట్లు ఖర్చుచేస్తున్నప్పటికీ కొత్తవి నిర్మించడంలో జాప్యం చేస్తున్నారు. ఆయా రోడ్లపై పరిమితికి మించిన లోడుతో వెళ్లే వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.జిల్లాలో శిథిలావస్థకు చేరిన వంతెనలు, బ్రిడ్జిలు,చప్టాలపై 'న్యూస్‌టుడే' కథనం.

వణుకుతోన్న ప్రయాణం!

ఆర్‌అండ్‌బీ రోడ్లపై దెబ్బతిన్న వంతెనలు, చప్టాలు

అడపాదడపా కురుస్తున్న వర్షాలు

పొంచి ఉన్న ప్రమాదాలు

అధికారులు చర్యలు తీసుకుంటే మేలు

పెళ్లకూరు : కలవకూరు వద్ద కల్వర్టు దుస్థితి



ప్రజారవాణాకు ఆటంకం

పెళ్ళకూరు, న్యూస్‌టుడే

సూళ్లూరుపేట నియోజవర్గంలోని వివిధ గ్రామీణ ప్రాంతాల్లో నదులు, కాలువలపై ఏర్పాటు చేసిన వంతెనలు దెబ్బతిన్నాయి. ఏళ్ల కిందట నిర్మించిన వంతెనలు శిథిలవస్థకు చేరినా పట్టించుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాల సమయాల్లో ఎక్కువ ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకం కలుగుతున్న పరిస్థితి ఉంది. రహదారులపై బీటీ ఏర్పాటు చేస్తున్న అధికారులు కల్వర్టులను పట్టించుకోవడంలేదు. చాలా చోట్ల చిన్నచిన్న కల్వర్టులు ఏళ్ల కిందట ఏర్పాటు చేసినవి కావడంతో దెబ్బతిన్నాయి. పిట్టగోడలు లేకపోవడంతో రహదారిపై అటు ఇటు వెళ్లే వాహనారులకు ఇరుకుగా మారింది. రాత్రి వేళల్లో అంచులు గుర్తు తెలియక పడిపోతున్న పరిస్థితులు న్నాయి. సూళ్లూరుపేట పట్టణం చెంగాళమ్మ ఆలయం వద్ద కాళంగి నదిపై ఏళ్ల కిందట నిర్మించిన వంతెన కింద పగళ్లు ఏర్పడ్డాయి. దీన్ని తొలగించి కొత్తది ప్రతిపాదన కూడా వెళ్లింది. తరువాత పట్టించుకోలేదు.

కాలినడకైనా భయమే

కోట, న్యూస్‌టుడే

కోట మండలం తీరప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు 30 ఏళ్ల కిందట చల్లకాలువపై వంతెన నిర్మించారు. 15 తీరప్రాంత గ్రామాలకు రవాణా సౌకర్యం కల్గింది. పదేళ్లుగా ఈ మార్గంలో సిలికా రవాణా జోరుగా సాగుతోంది.



ఈ నేపథ్యంలో అధిక లోడుతో తీసుకువెళ్తున్నారు. వంతెన దెబ్బతింది. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేస్తున్నారు. ఏక్షణంలో ఏమౌతుందోనని తీర ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గూడూరు నియోజకవర్గంలోని కోట, వాకాడు మండలాల్లో స్వర్ణముఖి, చల్లకాలువలపై నిర్మించిన వంతెనలు దెబ్బతిన్నాయి. పిల్లర్లు, వంతెనపై శ్లాబ్, రక్షణ గోడలు బీటలు వారుతున్నాయి. అధికారులు వాటికి శాశ్వత మరమ్మతులు చేయకుండా నామమాత్రంగా చేస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడు అవి మళ్లీ దెబ్బతింటున్నాయి. గుత్తేదారులకు పని కల్పిస్తున్నారు. కోట మండలం కొత్తపాళెం సమీపంలోని చల్లకాలువపై 35 ఏళ్ల కిందట నిర్మించినవంతెన పిల్లర్లు అక్కడక్కడ బీటలు వారాయి. గూడలి సమీపంలోని స్వర్ణముఖి నదిపై 40 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన పిల్లర్లుకూడా దెబ్బతింటున్నాయి.

సిద్ధవరం వద్ద దెబ్బతిన్న చల్లకాలువ వంతెన

కూలితేగాని పట్టించుకోరా?

కొడవలూరు, న్యూస్‌టుడే : కోవూరు నియోజవర్గంలో ఎప్పుడో అంగ్లేయుల కాలంలో నిర్మించిన వంతెనలు ఇంకా అలాగే ఉన్నాయి. అవి ఎప్పుడైనా కూలిపోయే స్థితికి చేరుకున్నాయి. ర.భ శాఖాధికారులు పర్యవేక్షించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



యల్లాయపాళెం వద్ద మలిదేవి వాగుపై ప్రమాదకరంగా..

బుచ్చిరెడ్డి పాళెం గుండా వెళ్లే మలిదేవి వాగుపై నిర్మించిన వంతెన అత్యంత పురాతనమైంది. ఈ వంతెన కూలిపోతే దగదర్తి వైపు ఉన్న గ్రామాలకు రాకపోకల నిలిచిపోతాయి. కొడవలూరు మండలంలోని యల్లాయపాళెంలో మలిదేవి వాగుపై ఉన్న వంతెనకు ఇరువైపులా ఉన్న రక్షణగోడలు పూర్తిగా పగిలిపోవడంతో ప్రమాదకరంగా మారింది. తలమంచి- అల్లూరు మధ్యలో పైడేరు వాగుపై నిర్మించిన పురాతనమైన వంతెన కూడా ప్రమాదకరంగా ఉంది.

అడుగు వేయాలంటే అవస్థే

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరి నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ రోడ్లపై ఏర్పాటు చేసిన వంతెనల గోడలు దెబ్బతిని, ఊచలు బయటపడి అధ్వాన్నంగా మారాయి. జలదంకి- జమ్మలపాళెం మార్గమధ్యంలో



దుత్తలూరు మండలం ముత్తరాశిపల్లి- రాచవారిపల్లి మార్గంలో..

వంతెన దెబ్బతిని ప్రమాదకరంగా ఉంది. దుత్తలూరు మండలం ముత్తరాశిపల్లి- రాచవారిపల్లి మార్గంలో వంతెన ప్రమాదకరంగా మారింది. ఉదయగిరి మండలం కుర్రపల్లి అత్తికుంట చెరువు వద్ద సీతారామపురం మార్గంలో వంతెన ఊచలుబయటపడింది. వరికుంటపాడు మండలం యర్రపల్లి ఎస్సీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై వంతెన శిథిలావస్థకుచేరి ఎప్పుడు కూలుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

శిథిలమైన గోడలు

నాయుడుపేట, న్యూస్‌టుడే : నాయుడుపేట మండలం చిలమత్తూరు వరకు వెళ్లే ర.భ రోడ్డుకు మధ్యలో ఆయ్యప్పరెడ్డిపాళెం వద్ద సాగునీటి కాలువపై నిర్మించిన వంతెన ఐదేళ్ల కిందట శిథిలావస్థకు చేరింది. అదమరిస్తే కాలువలో పడే పరిస్థితి ఉంది.



అయ్యప్పరెడ్డి పాళెం వద్ద దెబ్బతిన్న వంతెన

నాయుడుపేట- వెంకటగిరి మార్గంలో మేనకూరు వద్ద మామిడి కాలువపై 1980లో వంతైన నిర్మించారు. ఇరువైపులా ఉన్న రైలింగ్ గోడలు, కింది భాగంలో పిల్లర్లు దెబ్బతిన్నాయి. ఈప్రాంతంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు కావడంతో నాయుడుపేట- మేనకూరు సెజ్‌ల మధ్య నిత్యం వాహనాల రద్దీ రెండింతలు పెరిగింది.

కొత్త వంతెనల నిర్మాణాకి ప్రతిపాదనలు

గంగాధరం, ఈఈ, ఆర్‌అండ్‌బీ

నాయుడుపేట, న్యూస్‌టుడే: ప్రధాన రహదారులు, వాగులు వంటి ప్రాంతాల్లో శిథిలావస్థలో ఉన్న వంతెనల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం . రహదారుల వెడల్పు సందర్భంగా కొన్ని ప్రధాన వంతెనలను పునర్నిర్మించే ప్రతిపాదనలున్నాయి. ప్రధానంగా గూడూరు , నాయుడుపేట డివిజన్లలో ప్రమాదకర వంతెనలను గుర్తించి వీటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి అంచనాలు సిద్ధమయ్యాయి. సూళ్లూరుపేట సమీపంలోని కాళంగి, వంతెన, మామిడికాలువపై వంతెనలను అభివృద్ధి చేసే ఆలోచన ఉంది.

ఒక రోజు కస్టడీ

(మొదటిపేజీ తరువాయి) సుమారు పది రోజుల నుంచి పోలీసు కస్టడీ కోసం పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. మరోసారి తొమ్మిది మంది ప్రధాన బుకీలను కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకోటానికి ప్రయత్నించాలన్న ఆలోచనలో పోలీసు వర్గాలు ఉన్నాయి.

మరికొందరు బుకీలతో సంబంధాలు

కృష్ణసింగ్ కేవలం నెల్లూరుకే పరిమితం కాలేదు. బెట్టింగ్ వ్యవహారాన్ని పొరుగు రాష్ట్రాల్లో కూడా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు కీలక బుకీలతో కూడా భారీగా సంబంధాలు ఉన్నాయని పోలీసు విచారణలో తేలింది. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఇదే సమయంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరో బుకీ, చెన్నై, బెంగళూరుకు చెందిన బుకీల కోసం కూడా వేట కొనసాగుతోంది. హైదరాబాద్‌కు చెందిన బుకీలు పోలీసులకు చిక్కితే.. జిల్లాకు చెందిన మరికొందరు నేతల ప్రమేయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. జిల్లాకు చెందిన కొందరు నేతలు జిల్లా పరిధిలో కాకుండా హైదరాబాద్ కేంద్రంగా భారీగా బెట్టింగ్‌కు పాల్పడినట్లు సమాచారం. దీంతో వారి కోసం పోలీసు బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి.

కృష్ణసింగ్‌ను కావలి కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

కావలి, న్యూస్‌టుడే: జిల్లాలో సంచలనంగా మారిన క్రికెట్ బెట్టింగ్ కేసు బుధవారం కావలిని తాకింది. కావలిలో పలు కేసులు ఉండడంతో జిల్లాలోని ప్రధాన బుకీ కృష్ణసింగ్‌తోపాటు మరో ముగ్గురినికి కావలి పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. అనంతరం వీరిని నెల్లూరు పంపించారు. ఇదేవిధంగా కావలికి చెందిన ప్రధాన బుకీ జి. వెంకటేశ్వర్లుతో పాటు మరో ముగ్గురిని పోలీసు కస్టడీకి తీసుకున్నారు.

బదిలీ అధికారి.. సంతకం దొడ్డిదారి

(మొదటిపేజీ తరువాయి) దీనికి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు. ఇదే తీరులో నగరపాలక సంస్థలో పన్ను మదింపు చేయాల్సిన దస్త్రాలు భారీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న అధికారులు ధైర్యం చేసి మదింపులో అక్రమాలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఆలోచన ఉంది. దీంతో ప్రత్యామ్నాయం ఏంటి? ఇదే తీరులో ఆలోచించి గతంలో బదిలీపై వెళ్లిన అధికారిని పిలిపించి వ్యవహారం నడిపిస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదన్న ఆలోచన కొందరు సిబ్బందికి వచ్చింది. దీంతో గతంలో ఉప కమిషనర్ హోదాలో పనిచేసి.. గత నెలలో బదిలీపై వెళ్లిన అధికారిని పిలిపించారు. అతని దగ్గర ఉన్న డిజిటల్ కీ ఉపయోగించి పాత తేదీల్లో దస్త్రాలపై హడావుడిగా సంతకాలు చేయించారు. ప్రస్తుత సమాచారం మేరకు 29 దస్త్రాలను అక్రమ మార్గంలో సంతకం చేశారు. కనీసం వంద దస్త్రాలను ఇలా అక్రమ పద్ధతిలో సంతకం చేసినట్లు సమాచారం.

నగరపాలక సంస్థలో ఉప కమిషనర్ హోదాలో గతంలో పనిచేసిన అంజయ్య గత నెల 21వ తేదీన డీఎంఈ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆయన వెళ్తూ డిజిటల్ కీ అప్పగించి వెళ్లాల్సి ఉంది. కానీ, లోపం ఎక్కడ జరిగిందో? కొద్ది రోజుల కిందట ఆయన్ను జిల్లాకు పిలిపించారు. పెండింగ్‌లో ఉన్న దస్త్రాలపై సంతకాలు చేయించారు. ఈ వ్యవహారంలో భారీ మొత్తంలో చేతులు మారినట్లు సమాచారం. మొత్తం వ్యవహారంలో రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది కృపాకరరావు, చినబాబుల ప్రమేయం ఉన్నట్లు సమాచారం. ఇంకా ఇలా ఎన్ని దస్త్రాలపై సంతకాలు చేశారనే విషయమై విచారణ కొనసాగుతోంది.

సాంకేతిక పరిజ్ఞానం కారణంగా చేసిన అక్రమం వెంటనే వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి జులై 21వ తేదీన అంజయ్య బదిలీపై వెళ్లారు. కొత్తగా ఉప కమిషనర్‌గా శ్రీనివాసరావు నియమితులయ్యారు. వాస్తవానికి ఆయన సంతకంతో దస్త్రాలను పంపాల్సి ఉంది. ఆగస్టు 10, 11 తేదీల్లో దస్త్రాలపై అంజయ్య సంతకం ఉంది. దీంతో అక్రమాలు వాస్తవమని నగరపాలక సంస్థ అధికారులు నిర్ధరణకు వచ్చారు. మొత్తం వ్యవహారంపై నివేదికను తయారు చేసి డీఎంఈ కార్యాలయానికి పంపనున్నారు.



కోడిగుడ్లలో పురుగులు

పాఠశాలకు పురుగులు పట్టిన గుడ్లు

కలువాయి, న్యూస్‌టుడే : *మండల కేంద్రమైన కలువాయి ప్రధాన ప్రాథమిక పాఠశాలలో బుధవారం పురుగుల కోడిగుడ్లు దర్శనమిచ్చాయి. మధ్యాహ్న భోజన నిర్వాహకుల చేత ఉడికించేందుకు వాటిని బయటకు తీయడంతో 7 కోడిగుడ్లలోంచి తెల్ల పురుగులు బయటపడ్డాయి. ప్రధానోపాధ్యాయురాలు విమల మాట్లాడుతూ రెండు రోజుల కిందటే ఆ గుడ్లు పాఠశాలకు వచ్చాయన్నారు. వాటి నుంచి పురుగులు వస్తుండటంతో తీసి పారేశామన్నారు. ఈ విషయంపై ఎంఈవో సుధీర్‌బాబును వివరణ అడగగా ఆయన వెంటనే కోడిగుడ్లు పాఠశాలలకు అందించే వారిని చరవాణి ద్వారా సంప్రదించి విషయం తెలుసుకొన్నారు. గత వారం ఇచ్చిన కోడిగుడ్లు ఆకుపచ్చ రంగు వేసినవని, ఈ వారం ఇచ్చినవి నీలి రంగువి అన్నారు. గత వారం ఇచ్చిన ఆకుపచ్చ రంగు కోడిగుడ్లకు పురుగులు పట్టాయన్నారు. ఏ వారంలో ఇచ్చిన కోడిగుడ్లు ఆ వారంలోనే పిల్లలకు పెట్టాలని వారం దాటితే అవి పాడైపోతాయన్నారు. ఏ పాఠశాలలోనైనా వారం దాటితే ఆ గుడ్లు విద్యార్థులకు పెట్టవద్దని ఆయన తెలియజేశారు.*

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ప్రజా కళాకారుడు.. కళామతల్లి బిడ్డడు

పొన్నాల నటనలో ఘనమాల   కాటికెళ్లే సన్నివేశంలో కన్నీళ్లు కారాల్సిందే

తమకిచ్చిన పాత్రలో కొందరు నటిస్తారు.. మరికొందరు జీవిస్తారు.. మరికొందరు ఆ పాత్రే తమ జీవితమనుకుని లీనమైపోతారు.. ఈ కోవకు చెందినవారే పొన్నాల రామసుబ్బారెడ్డి. ఆయన వేదిక ఎక్కుతున్నారని తెలిస్తే చాలు.. ప్రేక్షకలోకం అర్ధరాత్రి అపరాత్రి అని కూడా చూడదు కంటికి నిద్ర లేకపోయినా ఆయన పాత్రను చూసిగాని తిరిగి ఇంటికి వెళ్లదు. ఇంతగా కళాభిమానుల మనసులో నిండి ఉన్నారు. జనం మెచ్చిన కళాకారుడిగా పొన్నాల నటనకు ప్రేక్షకలోకం ఘనమాల అనే విధంగా నీరాజనాలు పడతారు. విశ్రాంత తహశీల్దారు అయిన ఈయన నటనారంగంలో తనకు సాటిలేరని .. సత్యహరిశ్చంద్ర పాత్రలో తనకు పోటీ రారని.. నాటి నుంచి నేటి వరకు నిరూపించుకుంటూనే ఉన్నారు. ఎన్ని అవార్డులు వచ్చాయో.. ఎంతమంది మహనీయులు, గురూజీలు, స్వామిజీల వద్ద సన్మానాలు, సత్కారాలు అందుకున్నారో కూడా లెక్కలేనన్ని ఉన్నాయి. ఆయన గురించి తెలుసుకుందామా..!



న్యూస్‌టుడే, నెల్లూరు (జిల్లా పరిషత్తు)

పొన్నాల రామసుబ్బారెడ్డి నెల్లూరు నగరానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొట్టేపాలెం గ్రామంలో జన్మించారు.



డాక్టర్ సినారె, శంకరన్ ప్రముఖులతో పొన్నాల



ఇంటినిండా ఇలా అనేక అవార్డులు

అనేక పౌరాణిక, చారిత్రక నాటకాలు, నాటికల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. సత్యహరిశ్చంద్ర పాత్రలో తన సత్యమైన నటనను చూపి కాటి సీనులో ఎంతటి కఠిన హృదయులైనా కన్నీరు తెప్పించగల పొన్నాల రామసుబ్బారెడ్డి ప్రేక్షక హృదయాలలో హరిశ్చంద్రుడిగా నిండిపోయారు. మహారాజాగా ఆ సత్యహరిశ్చంద్రుడు పడిన కష్టాల్లో తన భార్యను నడిరోడ్డులో అమ్మేస్తూ.. ఆయన ముఖంలో చూపే కవళికలు కన్నీరును తెప్పిస్తాయి. తన కుమారుడి మృతదేహానికి ఓ కాటికాపరిగా కప్పం కట్టించుకోవడంలాంటి సన్నివేశాలలో ఆయన పోషించే పాత్రకు పోటీ మరొకరు రారంటూ సత్యహరిశ్చంద్రుని నాటకంలో ఆయన పోషించే పాత్రలకు యావత్ భారత దేశంలో ప్రత్యేక ముద్రను వేయించుకున్నారు. పొన్నాల తల్లిదండ్రులు వీరారెడ్డి, సంజీవమ్మలు. వీరి తండ్రి, సోదరులు చిన్నపరెడ్డి సుబ్బరామిరెడ్డిల సహకారంతో రామకృష్ణ నాట్యమండలి 1967లోనే ప్రారంభించారు. చిన్నవయసు నుంచే రామదాసులో రఘురాముడిగా, లవకుశలో కుశుడుగా ..హరిశ్చంద్రలో చిన్ననాడే లోహితుడుగా నటించి మన్ననలు పొందారు. అక్కడ నుంచి ప్రారంభమైన ఆయన నట నాజీవితం అనేక నాటక కళాపరిషత్తులు నిర్వహించే పోటీలకు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి నాటక పోటీలకు వెళ్లి బహుమతి కైవసం చేసుకునే వరకు వెళ్లాయి. ఒకేరోజు ఆయుదు నాటకాలు వేసి ప్రతి నాటకంలో వేర్వేరు పాత్రల్లో తన విలక్షణ నటనను ప్రదర్శించారు. ఈయన గురువులు గోపాల్ కూడా గుర్తింపు పొందారు. ఈయన ఇంటినిండా బహుమతులే ఉంటాయి. గుంటూరులో నిర్వహించిన అఖిలాంధ్ర నాటక పోటీల్లో పొన్నాల హరిశ్చంద్ర పాత్రకు 'సువర్ణ కంకణం' సింహతలాట కైవసం చేసుకున్నారు. ఇవికాక తిరుపతి, వెంకటగిరి, ఒంగోలు, విజయవాడ ఇలా ఎన్నో నాటక కళాపరిషత్తులలో ప్రథమ బహుమతులను సాధించారు. రాయలసీమ జర్నలిస్టు అసోసియేషన్ వారు 'నట శిరోమణి' బిరుదునిచ్చి సత్కరించారు. బళ్లారిలో వీరికి 'నాటక రత్న' బిరుదునిచ్చి సత్కరించారు. మరిచిపోలేని తెలుగు రాష్ట్రాల్లో వీరికి ఈనాడు, అధికారి, ఉద్యోగి, ఆత్రేయ రాసిన నాటకాల్లో పాల్గొని రాణించారు. విజయవాడ నాటకాలలో కూడా పొన్నాలను కళాపరిషత్ ఆధ్వర్యంలో కనకాభిషేకం చేశారు.

Downloaded from PaperBoy App https://...

యువతకు స్ఫూర్తి సామాజిక దీప్తి

ప్రమాదాల నివారణే లక్ష్యం

సేవలకు అవార్డు, ప్రశంసలు నజరానా

నాయుడుపేట, న్యూస్‌టుడే



పి.శ్రీనాథ్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి

అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అనగానే వేసవి మూడు నెలల్లోనే విధులుంటాయి మిగిలిన సమయంలో ఈ శాఖ సిబ్బంది పని తక్కువగా ఉంటుందనేది అపోహ మాత్రమే. ప్రమాదాల నివారణకు తమవంతుగా సమాజాన్ని చైతన్యవంతం చేయడంలో నాయుడుపేటలోని అగ్నిమాపకశాఖ బాధ్యులు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు పట్ల అవగాహన కల్పించడంతో పాటుగా ఉద్యోగులకు, యువతకు, ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు నాయుడుపేట అగ్నిమాపక విపత్తుల స్పందన అధికారి పి.శ్రీనాథ్ రెడ్డి. ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ప్రేక్షకులుగా కాకుండా ప్రాణ, ఆస్తి నష్టాలను ఎలా రక్షించాలనే కోణంలో చైతన్యవంతం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రయోగాత్మకంగా కార్యక్రమాలు

కడప జిల్లా పులివెందల పెద్దగూడాల గ్రామానికి చెందిన శ్రీనాథ్‌రెడ్డి ఎంసీఏ వరకు విద్యను పూర్తిచేసి 2011లో జరిగి. ఏపీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ పరీక్షలు రాసి నాల్గో ర్యాంకు సాధించారు. రాత పరీక్షలు మంచి ప్రతిభ కనపరిచిన్పటికి వయోపరిమితి 25 ఏళ్లుదాటడంతో ఆయనకు అప్పట్లో సివిల్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ కాకుండా అగ్నిమాపక శాఖలో నాన్ జోన్ కింద ఫైర్ అధికారిగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇలా ఎంపికైన నాలుగేళ్ల తరువాత గత ఏడాది మే నెలలో శ్రీనాథ్‌రెడ్డి ఫైర్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన రాగానే తమ విధులను బాధ్యతలు ఏమిటో అర్థం కాని పరిస్థితిని మొదట ఎదుర్కొన్నారు. తరువాత హైదరాబాద్ ఎన్ఐఎస్ఎఫ్ఎల్‌లో అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తులు, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు ప్రాణ నష్టాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి. ఆపాయం నుంచి బాధితులు ఎలా గట్టు చేర్చి రక్షించాలి. రోడ్డు ప్రమాదాల్లో ఇరుక్కున్న వారిని ఎలా బయట తీయాలి వంటి అంశాల్లో నాలుగు నెలలు పాటు పూర్తిస్థాయిలో శిక్షణ తీసుకొన్నారు. శిక్షణకాలంలో నేర్చు కొన్న ఆంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఆయన గ్రామ స్థాయిలో స్థానిక అగ్నిమాపక సిబ్బందితో కలిసి ప్రయోగాత్మకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజా చైతన్యం దిశగా కృషి : ప్రమాదాలు ఘోరాలు సంభవించినప్పుడు స్థానిక పౌరులు యువతకు ప్రేక్షకులు కాకుండా ప్రాణనష్టాలు జరగకుండా ప్రాథమికంగా ఎలాంటి చర్యలు చేపట్టడంవంటి విషయాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేసే దిశగా కార్యక్రమాలు చేపట్టారు. నాయుడుపేట. పెళ్లకూరు. ఓజిలి మండలాల్లో ఏల్పీజీ గ్యాస్ సిలిండర్ల వినియోగంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రతలు ప్రమాదం జరిగే ఎలా వ్యవహరించాలనే అంశాలపై వివరించారు. ఇదే తరహాలో వైద్యశాలల్లో కూడా ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఓజిలి మండలం గగ్గరుగుంట, విన్నమాల పంచాయతీ కమ్మవారిపాళెం గ్రామాల్లో ఇటీవల పురాతన బావుల్లో పడిన వారి మృతదేహాలను ఆధునిక సాంకేతిక పరికరాల ద్వారా స్వయంగా ఫైర్ అధికారి శ్రీనాథ్‌రెడ్డి స్వయంగా పాములు, ఇతర కీటకాలు ఉన్న బావుల్లో దిగి మృతదేహాలను వెలుపలికి తీశారు. ఈయన సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అమరనాథ్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అగ్నిమాపక అధికారిగా గుర్తించి ప్రశంస, అవార్డులను అందజేశారు.



విపత్తుల నివారణపై యువతకు శిక్షణ ఇస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

యువతకు శిక్షణ

విపత్తుల నివారణ పట్ల యువతకు శిక్షణ గ్రామాల్లో, కళాశాలల్లో చదువుతున్న కొంత మంది యువకులు ఎంపిక చేసి విపత్తులు స్పందన వాలంటరి కమిటీలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదంలో వాహనాల్లో చిక్కుకున్న వారిని సులభంగా ఎలా బయటకు తీయాలి, చెరువులు, కాలువలు వరద ప్రవాహాల్లో చిక్కుకొన్న వారిని రక్షించడం పాఠశాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి, స్థానికంగా విపత్తులు జరిగినప్పుడు గ్రామాల్లో యువకులు స్పందించేవిధంగా ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. పరిశ్రమలు, కర్మాగారాల్లో యాజమాన్యం అవలంభించాల్సిన భద్రత చర్యలు గురించి అవగాహన సమావేశాలు ప్రమాదాలు నివారణ ప్రత్యేక చర్యలు చేపట్టారు.



మంత్రి, కలెక్టర్ నుంచి అవార్డు అందుకొంటూ..
(పాతచిత్రం)

స్వచ్ఛభారత్‌లో ఆదర్శం

అపరిశుభ్రతకు నిలయంగా ఉన్న అగ్నిమాపక శాఖ కార్యాలయాన్ని స్వచ్ఛభారత్ కార్యక్రమం స్థానిక సిబ్బంది సహకారంతో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనే విధంగా అభివృద్ధి చేసి. ఆవరణంలో పచ్చని మొక్కలను పెంచారు. స్పందన విపత్తుల శాఖ మంజురు చేసిన అధునిక పరికరాలు వినియోగించి ప్రమాదాలు భారీన పడిన వారిని గట్టుకు చేర్చడం, వంటి కొత్త కార్యక్రమాలు శాఖ ద్వారా అమలు చేశారు.

సేవల్లో చెరగని ముద్ర

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన

న్యూస్‌టుడే, తడ

అదో పారిశ్రామిక సంస్థ. తమ ఉత్పత్తుల తయారీ, ఎగుమతులు, కార్మికుల సంక్షేమం, ఇతరత్రా శాఖా పరమైన కార్యకలాపాలతో ఆ సంస్థ యాజమాన్యం నిత్యం క్షణం తీరిక లేకుండా ఉంటోంది. అటు వంటి పరిస్థితుల్లోనూ తమ పరిధిలో విద్యాభివృద్ధికి తమ వంతు సాయం అందించాలన్న ధృడ సంకల్పంతో ముందుకొచ్చింది. ఆలోచన వచ్చిందే తడవుగా ఆచరణలో పెట్టింది. వాగ్దానాలు, ప్రకటనలకు దూరంగా ఉంటూ పాఠశాలల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలను నేరుగా వచ్చి గుర్తించడం, వెంటనే ఆ పనులను చకచకా పూర్తిచేయడం ఆ సంస్థకే చెల్లింది. అందుకే ఆ సంస్థ అటు విద్యార్థుల మనసుల్లోనూ, స్థానికుల హృదయాల్లోనూ చెరగని స్థానాన్ని సంపాదించుకుంది తడలోని పానసోనిక్ కార్బన్ ఇండియా కో లిమిటెడ్ (పీసీఐఎన్). కార్బన్ రాడ్ ఉత్పత్తులను తయారుచేసే ఈ సంస్థ 1984లో తడలో అడుగిడింది. స్థానికంగా పలువురికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించింది. ఈక్రమంలోనే పాఠశాలల్లో కనీస సదుపాయాల మెరుగుకు కృషి చేస్తూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపునకు ర్యాలీలు, మొక్కలు నాటడం, చెత్త బుట్టలు అందించడంవంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. వాటిని ఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది కూడా. చేపట్టిన కార్యక్రమాలు

తడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడేళ్ల కిందట గదుల కొరత తీవ్రంగా ఉండేది. విద్యార్థులు చెట్ల కిందే చదువులు సాగించాల్సిన పరిస్థితి. ఈనేపథ్యంలో దాదాపు రూ.10 లక్షల వ్యయంతో పాఠశాలపై అంతస్తులో రెండు గదులను నిర్మించేందుకు పీసీఐఎన్ సంస్థ ముందుకొచ్చింది. దాంతో కొంత వరకు విద్యార్థులకు వెతలు తీరాయి. అప్పటినుంచి ఏటా ఓ కార్యక్రమం చేపడుతున్నారు. ఉన్నత పాఠశాలలో బాలికల కోసం రూ.9 లక్షలతో అదనపు తరగతి గదిని నిర్మించారు. బాలుర పాఠశాలలో రూ.2 లక్షలతో మరుగుదొడ్లకు మరమ్మతులు చేపట్టారు. చుట్టూ గోడ కొంతమేర ఎత్తుగా నిర్మించారు. అందులో మొక్కలు నాటారు. బాలికల పాఠశాల్లోనూ రూ.1.50 లక్షలతో మరుగుదొడ్ల చుట్టూ కొంతమేర గోడ నిర్మించి కొంత మరమ్మతులు చేయించారు. దాదాపు రూ.16 లక్షల వ్యయంతో రెండేళ్ల కిందట ఆధునిక సదుపాయాలతో లైబ్రరీ నిర్మాణం చేపట్టారు. అందులోనే విద్యార్థులు కూర్చుని పుస్తకాలు చదువుకునేందుకు వీలుగా డెస్కులు, పుస్తకాలు భద్రపరచుకునేందుకు బీరువాలు వంటి సదుపాయం కల్పించారు.



విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా అందజేసిన బెంచీలు



అధునాతన వసతులతో నిర్మించిన గ్రంథాలయం

తడ ఎస్సీకాలనీ ప్రాథమిక పాఠశాల భవనాలు ఉరుస్తోండడంతో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈనేపథ్యంలో దాదాపు రూ. 2లక్షలతో గదులకు పైకప్పు మరమ్మతులు చేయించారు. మరుగుదొడ్లను వినియోగంలోకి తెచ్చారు. కింద కూర్చుంటూ అసౌకర్యంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకోసం ఒక్కో గదిలో 24 డ్యుయల్ డెస్కుల చొప్పున నాలుగు గదులకు 96 డెస్కులను అందజేశారు. తడ ఎస్సీకాలనీ పాఠశాలలోనూ 24 డెస్కులను యాజమాన్యం వితరణ చేపట్టింది. పాఠశాలకు ఒకవైపు ప్రహరీ లేకపోవడంతో మైదానం అపరిశుభ్రంగా మారింది. దీంతో రూ.16లక్షలతో 120 మీటర్ల మేర ప్రహరీ గోడ నిర్మించారు. దాంతో ఆవరణలోకి ఆకతాయిల రాక చాలావరకు తగ్గింది. మరో రూ.3లక్షలతో పాఠశాలకు ముందువైపు ప్రహరీ నిర్మాణ పనులు సాగుతున్నాయి. ప్రధాన గేటు కూడా ఏర్పాటుచేయనున్నట్లు యాజమాన్యం తెలిపింది. తడ రైల్వేస్టేషన్లో అలంకరణ కోసం మొక్కలతో కూడిన పూలకుండీలను అందజేశారు. అదేవిధంగా చెత్త వేసుకునేందుకు అనువుగా చెత్తకుండీలను కూడా అందజేశారు.



పాఠశాల మైదానానికి ఒకవైపు ఏర్పాటైన ఎత్తైన ప్రహరీ

గోకార్టింగ్ వెహికల్ అంటే ఎయిర్‌పోర్టులు, అమేజింగ్ పార్కుల్లో ఉపయోగిస్తారు. అదే విధంగా ప్రస్తుతం గోకార్టింగ్ వెహికల్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఛాంపియన్‌షిప్‌లు అందించి సత్కరిస్తున్నారు. కొందరు హాబీగా వీటిని ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వీటికి ప్రాముఖ్యత పెరుగుతోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దీనిని తయారు చేయవలసిన అవసరముంది.

నవ శోధనలు!

అలవోకగా నమూనా సృష్టి

విభిన్న ఆలోచనలకు ప్రతిరూపం

యంత్ర పనులకు దన్నుగా నిలిచిన కృషి

న్యూస్‌టుడే, విద్యానగర్(కోట)

ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం కోర్సు పూర్తి చేసినందు వలన ఎలాంటి ఉపాధి ఫలితాలు ఉండడం లేదు. ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పొంది చేసిన పరిశోధనల ద్వారా దేశానికి, ప్రజలకు ఉపయోగపడే వినియోగ వస్తువును తయారు చేస్తే ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందే అవకాశాలున్నాయి. అందుకు గురువులు తమ వంతు సలహాలు, సూచనలిస్తే ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో వినూత్న రీతిలో పరికరాలు తయారు చేసి ప్రతిభ, పాటవాలను ప్రదర్శిస్తామని నిరూపించారు కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి విక్రమ్‌కుమార్, కోఆర్డినేటర్ అశోక్‌కుమార్‌రెడ్డి, హరి విద్యార్థుల చేత వినూత్న రీతిలో పరిశోధనలు చేయించి గుర్తింపు తీసుకురావాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే కళాశాలలో నాలుగు జిల్లాల స్థాయిలో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆటోమొబైల్ టెక్నాలజీపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు 8 రోజులు పాటు ఆటో మొబైల్ టెక్నాలజీపై సమగ్రంగా శిక్షణ పొందారు. శిక్షణ పొందిన ఇంతియాజ్, షాబాస్, సాయి, చందూ, పరాశర్, సుమంత్, సాయిప్రతాప్, మరో కొందరు ఇంజినీరింగ్ విద్యార్థులు పోటీలకు ఉపయోగపడే గోకార్టింగ్ వెహికల్ తయారు చేసేందుకు ముందుకు వచ్చారు. అందుకు గురువు విక్రమ్‌కుమార్, అశోక్‌కుమార్‌రెడ్డి, హరి సలహా, సహకారాలు అందించారు. గోకార్టింగ్ వెహికల్‌కు అవసరమైన నమునాలను క్యాటియా సాఫ్ట్‌వేర్ ద్వారా తయారు చేసుకున్నారు. 8 రోజులు పాటు అవసరమైన పరికరాలను తెప్పించుకుని వినూత్న రీతిలో గోకార్టింగ్ వెహికల్‌కు రూపకల్పన చేశారు. అందుకు కళాశాల యాజమాన్యం రూ. 90 వేలు నగదును అందించింది. తయారు చేసిన వెహికల్‌ను కళాశాల ప్రాంగణమంతా తిప్పుతూ అబ్బురపరుస్తున్నారు. ఈ నమునా విజయవంతం కావడంతో జలంధర్ యూనివర్సిటీలో, భీమవరం ఇంజినీరింగ్ కళాశాల్లో ప్రతి ఏడాది జరిగే గోకార్టింగ్ పోటీలు మాదిరిగా పోటీలు నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. అందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇలాంటి వెహికల్స్ మరిన్ని తయారు చేసేందుకు సిద్ధమయ్యారు. గోకార్టింగ్ వెహికల్ తయారు చేసి అద్భుత ఫలితాలను సాధించిన గురువులను, విద్యార్థులను మేధావులు ప్రశంసలతో ముంచెత్తారు.



వాహనాన్ని తయారు చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు



గోకార్టింగ్ వెహికల్‌లో ఇంజినీరింగ్ విద్యార్థి

అద్భుత అవిష్కరణ - విక్రమ్‌కుమార్, మెకానికల్ విభాగాధిపతి



విద్యానగర్ ఇంజినీరింగ్ విద్యార్థులు అద్భుత సృష్టి గోకార్టింగ్ వెహికల్ తయారీ. రాబోయే రెండేళ్లల్లో గోకార్టింగ్ వెహికల్ పోటీలు నిర్వహించి చాంపియన్‌షిప్పులు సాధించాలన్నదే లక్ష్యం. ఈ నేపథ్యంలోనే నమునా ఆధారం ఇంక వెహికల్స్ తయారు చేస్తాం. అవసరం మేరకు మార్గం కూడా నిర్మిస్తాం. ఇది గురువులు, విద్యార్థులు సాధించిన విజయం.

ఉపాధి అవకాశాలు పెరుగుతాయి



- అశోక్‌కుమార్‌రెడ్డి, కోఆర్డినేటర్, విద్యానగర్

ఇలాంటి పరిశోధనలు వలన విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆధునిక పరిశోధనలు చేసి ప్రతిభ చూపడం వలన బహుళ జాతి కంపెనీల్లో ఇంజినీరింగ్ విద్యార్థులు ఉద్యోగాలు పొందే అవకాశముంది. గోకార్టింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులు ఛాంపియన్‌షిప్‌లు సాధించాలన్నదే లక్ష్యం.

కొలువులు

కన్నవారి కలలు

పేదరికాన్ని జయించిన కుటుంబాలు

తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని తపన చెందుతున్నారు నేటితరం అమ్మాయిలు. అబ్బాయిలే ఇంటి పేరు నిలబెడతారనే పాతతరం నానుడికి చరమగీతం పాడుతున్నారు. మేమూ బాగా చదువుకుని కొలువుల్లో కుదురుకుని ఇంటిపేరు నిలబెడతామని నిరూపిస్తున్నారు. అబ్బాయిల కంటే చదువులో ఏమాత్రం తీసిపోమని సత్ఫలితాలు సాధిస్తూ ఉన్నత చదువులు చదువుతున్నారు. మమ్మల్ని బాగా చదివిస్తే తల్లిదండ్రులు, సమాజంతో పాటుగా మా పేరును నిలబెట్టుకుంటామనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తెరిగి వారి మాటలకు విలువిస్తూ పట్టుదలతో చదివి ఉద్యోగాలకు ఎంపిక అవుతున్నారు. కొలువుల్లో కుదురుకుని శభాష్ అనిపించుకుంటున్నారు.

న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

పెళ్లకూరు మండల తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన పల్లమాల బాలాజీ, గురవమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు. పెద్దకూతురు అల్లెమ్మ ఏడాది పైగా చిట్టమూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాల్లో ఉపాధ్యాయినిగా కొనసాగుతోంది. రెండో కూతురు అలేఖ్య మూడు నెలలు కిందట పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికై ప్రస్తుతంతిరుపతిలో శిక్షణ పొందుతున్నారు. ఈ దంపతుల ఇద్దరు కూమార్తెలు ప్రభుత్వ ఉద్యోగాల్లో కుదురుకున్నారు. తల్లిదండ్రులకు అక్షరంముక్క రాదు. కూలికి పోతేనే పూట గడుస్తుంది. సెంటు భూమి లేదు. ఇద్దరు కూతుళ్లను పెళ్లకూరు మండలం చెంబేడు, తాళ్వాయిపాడు గ్రామాల్లోని పాఠశాలల్లో చదివించారు. అక్కడ వీరి పిన్ని సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు చదువు విషయంలో అక్కాచెల్లెళ్లకు సూచనలు ఇచ్చి రాణించేలా చేశారు. పెద్దకూతురు అల్లెమ్మ టీటీసీ పూర్తి చేసి ఉపాధ్యాయినిగా, రెండో కూతురు అలేఖ్య ఇంటర్మీడియట్ చదివి టీటీసీ చేసి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించారు.

కూలీ దంపతుల కుమార్తెలు కొలువుల్లోకి..



బాలాజీ దంపతులు.. ఉపాధ్యాయిని పెద్ద కూతురు అల్లెమ్మ, కానిస్టేబుల్ అలేఖ్య


అబ్బాయిలకంటే మిన్నగా పెంచాం



ఉపాధ్యాయుడు రామ్మోహన్ దంపతులతో రెండో కూతురు సౌమ్య.. పెద్ద కూతురు సంధ్య

నాయుడుపేట విద్యుత్తు కార్యాలయం ఎదురు వాసి, స్థానిక లోతువానిగుంట ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు నాగలాపురం రామ్మోహన్, బాలసరస్వతి దంపతుల ఇద్దరు కుమార్తెలు మంచి కొలువుల్లో కుదురుకున్నారు. దంపతులు ఇద్దరి కూతుళ్లను కొడుకులు కంటే మిన్నగా పెంచారు. మంచి చెడులను వివరిస్తూ స్వేచ్ఛ ఇచ్చారు. తల్లిదండ్రులు వారితో స్నేహితుల్లా మెలిగారు. పెద్దకూతురు సంధ్య 23 ఏళ్లకే సీఏ పూర్తి చేసి ఒకటిన్నర ఏడాదిగా చెన్నైలోని స్టాండర్డ్ ఛార్టెడ్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. రెండో కుమార్తె సౌమ్య బీటెక్ సివిల్ ఇంజినీరింగు పూర్తి చేసి ఏపీపీఎస్సీ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా ఎంపికయ్యారు. తక్కువ వయసులోనే గెజిటెడ్ ఉద్యోగం సాధించారు.

హార్దిక శుభాకాంక్షలు



ఉత్తమ రైతు అవార్డు స్వీకరిస్తున్న
శ్రీ పావులూరు శ్రీనివాసులు నాయుడు గారు
ATMA ఛైర్మన్ ఉదయగిరి డివిజన్
తెలుగురైతు అధ్యక్షులు, మర్రిపాడు మండలం.

మాకు అత్యంత ఆప్తులు, సన్నిహితులు, శ్రేయోభిలాషి అయిన
శ్రీ పావులూరు శ్రీనివాసులునాయుడు గారు
71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భమున
జిల్లా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ శ్రీ ఎన్.అమరనాథ్‌రెడ్డి గారు
జిల్లా కలెక్టరు శ్రీ రేవు ముత్యాలరాజు గారు
నుంచి ఉత్తమ రైతు అవార్డు స్వీకరించిన
శుభ సందర్భమున వారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

గుంటుపల్లి రమేష్, నాగరాజుపాడు, మర్రిపాడు మండలం.
కుంకు వెంకట నారాయణ నందిపాడు, దుత్తలూరు మండలం.

అభినందన శుభాకాంక్షలు



గౌ॥ శ్రీ ఎన్.సునీల్‌కుమార్ గారు
అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరు, TRE, APSPDCL, Nellore.
విద్యుత్తుశాఖలో ఉత్తమ సేవలందించినందుకు గాను
71వ స్వాతంత్ర్య దినోత్సవ శుభసందర్భమున రాష్ట్ర
మంత్రివర్యులు గౌ॥ శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డి గారి
చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్న
శ్రీ ఎన్.సునీల్‌కుమార్ గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

CH.ఉదయ్‌కుమార్ A.E.,	Y. శ్రీనివాసరావు A.E.,
K. వరప్రసాద్ A.E.,	A. ప్రభాకర్‌రావు A.E.,
O.V. రత్నం - కాంట్రాక్టర్	M. చంద్రశేఖర్‌రావు - కాంట్రాక్టర్

మరియు TRE సెక్షన్ సిబ్బంది

20న ఎల్‌ఎల్‌ఆర్ మేళా

డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదు : డీటీసీ

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని రవాణా యూనిట్ కార్యాలయాల్లో ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటల నుంచి ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ (డీటీసీ) ఎన్.శివరామ్ ప్రసాద్ తెలిపారు. బుధవారం సాయంత్రం జిల్లా ఉప రవాణా కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండి బ్యాడ్జీలు లేని వారు ఈ మేళాను ఉపయోగించుకోవాలన్నారు. ఈ మేళా సందర్భంగా 8వ తరగతి చదువుకోని వారికి సైతం బ్యాడ్జీలు మంజూరు చేస్తామన్నారు. మేళాకు వచ్చేవారు మెడికల్ సర్టిఫికేట్, ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు, రుసుము రూ.260లతో వారి దగ్గరలోని రవాణా కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు. రవాణా శాఖ అందించే ఈ సదవకాశాన్ని బ్యాడ్జీలు లేని డ్రైవర్లందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జులై నుంచి ఇప్పటి వరకు పోలీసు, ఆర్టీసీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిని గుర్తించి మొత్తం 15 వేలకు పైగా కేసులు నమోదు చేశామని, ఇందులో 1300 మందిని ప్రాసిక్యూషన్‌కు పంపామన్నారు. మద్యం తాగి వాహనం నడిపినా, శిరస్త్రాణం, డ్రైవింగ్ లైసెన్సు లేకున్నా చర్యలు తప్పవన్నారు. ఫ్యాన్సీ నంబర్లకు ఆర్టీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. రూ.10 వేలు చెల్లించి ఈ నంబర్లు పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో ఆర్టీవో కిషోర్, ఎంవీఐ సీతారామిరెడ్డి, ఏవో విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ'**, **'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2**(రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: **దొంగల దోపిడి** (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: **అమ్మో బొమ్మ** (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: **వంశానికొక్కడు** (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: **దేవా ది గ్రేట్** (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: **పంతాలు – పట్టింపులు** (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ **కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...**

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో –** ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు –** చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) –** ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చటపట (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ –** తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్ –** ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్ –** టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **కడుపులో సునామీ... సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: **శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **కడుపులో సునామీ...** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: **రెడీ**, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: **తులసి.**

ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: **నమో వెంకటేశ**, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: **ఊహలు గుసగుసలాడే**, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **ముగ్గురు మొనగాళ్ళు**, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: **పందెంకోడి**, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: **శౌర్యం.**

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. పత్తిలో పైపాటు ఎరువుల యాజమాన్యం
2. మొక్కజొన్నలో చీడపీడల నివారణ
3. పశువుల రవాణాలో జాగ్రత్తలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు (ఆంధ్ర ప్రదేశ్)
1. తోటపల్లి ఆయకట్టు రైతుల ఆందోళన బాట కాల్వల దీనావస్థపై నిరసనగళం
2. ఊరూర పశుగ్రాస క్షేత్రాలు విశాఖలో ప్రోత్సాహిస్తున్న పశుసంవర్ధకశాఖ
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వర్షాకాలంలో వెనామీ సాగులో జాగ్రత్తలు



వెనామీ సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో వర్షాలు పడితే బయటినీరు గుంతలోకి తీసుకోవడం తీవ్ర నష్టాలకు గురిచేస్తుంది. అక్వా రైతులు కొన్ని సూచనలు పాటిస్తే వేసవిలో మాదిరిగా సాగు చేసుకోవచ్చని ముత్తుకూరు మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.హరిబాబు తెలిపారు.

వెనామీ పెంపకానికి వర్షాకాలం అనుకూలం. కాని వాతావరణంలో ఎండ, వర్షం ఉన్నప్పుడు నీటిలోని ప్లవకాల్లో తేడా వస్తుంది. నీటి ఉష్ణోగ్రత, ఉదజని(పీహెచ్), కరిగి ఉన్న ప్రాణవాయువు వ్యత్యాసానికి గురైతే, రొయ్యలపై ఒత్తిడి ఏర్పడుతుంది. ఇలాంటి సమయాల్లో గుంతలో నీటిలోతు నాలుగు నుంచి ఐదు అడుగులు ఉండేలా చూసుకోవాలి. పిల్లలు వదిలే సమయం నుంచి ప్లవకాలు తగ్గకుండా ఏరియేటర్లు వాడుకోవాలి. దీంతో నీటిలో కరిగిన ప్రాణవాయువు కనీసం 5 పీపీఎం తగ్గకుండా ఉంటే, రొయ్యల్లో వ్యాధి నిరోధకశక్తి బాగుంటుంది. వర్షాకాలంలో.. వృథా మేత, రొయ్యలు విసర్జించే వ్యర్థాలతో మేలు చేసే బ్యాక్టీరియా సంఖ్య తగ్గిపోతుంది. పంట పూర్తి కాలంలో ప్రొబయాటిక్స్‌ను 3 నుంచి 4 దఫాలుగా వాడుకోవడం వలన సహజ చర్యలు ఏర్పడుతాయి. నేల స్వభావాన్ని బట్టి ఉదజని తక్కువ ఉన్నప్పుడు సున్నం వాడుకోవచ్చు. కరిగి ఉన్న ప్రాణవాయువు స్థాయి పడిపోతే రొయ్యల్లో వైట్‌స్పాట్ ఉధృతి పెరిగే అవకాశం ఉంది. అమోనియా వాయువులను స్థిరీకరించే బ్యాక్టీరియాను వృద్ధి చేసుకోవాలి. రొయ్యలు బలహీనపడిపోకుండా చూసుకుంటూనే విబ్రియో బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రించాలి. గుంతకు పరిసరాల్లో వైరస్ ప్రభావం ఉన్నపుడు బయటి నీటిని వాడకుండా జాగ్రత్తపడాలి. ఈ సమయంలో రసాయనాలు వినియోగించడం మరింత ప్రమాదం. విత్తనం వదిలిన 20 రోజుల నుంచి పట్టుబడి వరకు వైరస్ హాని పొంచి ఉంటుంది.

– న్యూస్‌టుడే, ముత్తుకూరు

కనకాంబరానికి పురుగుల బెడద



కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల ద్వారా శిలీంద్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనంచేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లనిబూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగ క్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



ఇటువంటి జలాశయాన్నే నిర్మిస్తారు

ఆల్తూరుపాడులో ఆనకట్ట

తెలుగుగంగ నిర్మాణంలో భాగంగా ఉన్న సోమశిల-స్వర్ణముఖి కాలువ ద్వారా సాగునీటి వినియోగం కోసం జిల్లాలో మరో ఆనకట్ట రూపుదిద్దుకోనుంది. తద్వారా సోమశిల-స్వర్ణముఖి కాలువ నుంచి తెలుగుగంగ నీటిని 250 చెరువులకు, పలు పట్టణాలకు తాగునీటి అవసరాలకు వినియోగించనున్నారు. ఇందుకోసం రూ. 279 కోట్లతో ఆనకట్ట, మరో రూ. 129 కోట్లతో ఎత్తిపోతల పథకానికి నిధులు వెచ్చించనున్నారు. ఈమేరకు డక్కిలి మండలం ఆల్తూరుపాడు వద్ద ఆనకట్ట నిర్మాణానికి రంగం సిద్ధమైంది.

రూ. 408 కోట్లతో ఎత్తిపోతల సహా నిర్మాణం

ఎస్.ఎస్ కాలువ ద్వారా టీఎంసీ నీటి తరలింపు

న్యూస్‌టుడే, డక్కిలి-బాలాయపల్లి

తెలుగు గంగ పథకంలో భాగమైన సోమశిల-స్వర్ణముఖి కాలువ అసంపూర్తిగా మిగిలింది. దీన్ని వినియోగించుకొనేందుకు డక్కిలి మండలం ఆల్తూరుపాడు చెరువును ఆనకట్టగా విస్తరించి ఇందులో 0.97 టీఎంసీ నీటిని నిల్వ చేయనున్నారు. ఇందుకు చెరువుకు ఉన్న మొత్తం 250 ఎకరాలతోపాటు మరో 200 ఎకరాలను సేకరించి ఆనకట్ట నిర్మాణానికి తగిన భూ సర్వే పూర్తి చేసే చర్యలు చేపట్టారు. ఇటీవల కొంత భాగానికి సర్వే రాళ్లను కూడా సంబంధిత అధికారులు నాటారు. మొత్తం 6.609 కి.మీ దూరం మట్టికట్టను నిర్మించడానికి అంచనాలు తయారుచేశారు. ప్రస్తుత అంచనాల మేరకు రూ. 279 కోట్లు ఈ నిర్మాణానికి అవసరమని అధికారులు ప్రాథమిక అంచనా వేసి డిజైను తయారీలో నిమగ్నమయ్యారు.

కేపీ కాలువలో 34 కి.మీ వద్ద ఎత్తిపోతల పథకం

డక్కిలి మండలం లింగసముద్రం సమీపాన 34.1 కి.మీ దగ్గర కండలేరు-పూండి (తెలుగు గంగ ప్రధాన) కాలువ వద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించనున్నారు. ఇక్కడి నుంచి ఆనకట్టకు 3.25 కి.మీ దూరం గొట్టాల ద్వారా ఎత్తిపోతల పద్ధతిలో నీటిని తీసుకువెళ్లాల్సి ఉంది. 1.25 మీటర్ల వ్యాసంగల రెండు గొట్టాలతో ఈ లైన్లను ఏర్పాటు చేసి ఆనకట్టకు నీటిని తరలిస్తారు.

ఎస్ఎస్ కాలువ లక్ష్యమిదీ..

సోమశిల-స్వర్ణముఖి కాలువ లక్ష్యం మేరకు ఆల్తూరుపాడు ఆనకట్ట నుంచి ఈ కాలువ ద్వారా 250కి పైగా చెరువులకు సాగునీటిని విడుదల చేయనున్నారు. డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి, ఏర్పేడు, శ్రీకాళహస్తి, రేణిగుంట మండలాల్లోని పలు చెరువులకు దీని ద్వారా సాగునీరందివ్వాల్సి ఉంది. మధ్య అవసరమైన పట్టణాలకు ఎస్-ఎస్ కాలువ ద్వారా తాగునీరు అందించనున్నారు. ఏర్పేడు ప్రాంతంలో అనుసంధాన కాలువ ద్వారా అవసరమైనప్పుడు తిరుపతికి చెందిన కల్యాణి ఆనకట్ట తదితర చిత్తూరు జిల్లాలోని కీలక ప్రదేశాలకు ఈ నీటిని వినియోగించనున్నారు.

ప్రతిపాదనలు

ఆనకట్ట నిర్మాణానికి ఇప్పుడిప్పుడే చర్యలు తీసుకుంటున్నారు. ఎస్-ఎస్ కాలువ పనులు కొన్నేళ్ల నుంచి మొదలైనా అటవీ అభ్యంతరాలు, నిధుల కేటాయింపు వంటివి ఆశాజనకంగా లేక కాలువ పూర్తికాలేదు. ఇటీవల అటవీ అడ్డంకులను తొలగించిన ప్రభుత్వం కాలువ పనుల్లో కదలిక తీసుకొచ్చింది. తాజాగా ఈ కాలువకు అనుబంధంగా తెలుగుగంగ నీటిని నిల్వ చేసుకునేందుకు ఆల్తూరుపాడు వద్ద చేపట్టనున్న ఆనకట్టకు భూ సేకరణ చర్యలను వేగవంతం చేశారు. ఇటీవల ఆల్తూరుపాడు పరిధిలో భూములు కోల్పోయే వారిని గుర్తించి పరిహారం ఇప్పించడానికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆర్డీవో అరుణ్‌బాబు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. వారితో చర్చించిన ఎమ్మెల్యే పంటలు సాగు చేసుకుంటున్న వారికి పరిహారం ఇప్పించి ప్రభుత్వం నుంచి ఆదుకొనేలా చేస్తామని హామీ ఇవ్వడంతో కొంత ఊరట చెందారు. భూ సేకరణ చర్యలు వేగవంతం అవడం వల్ల ఆనకట్ట పనులకు అడ్డంకులు తొలగినట్లయింది.



వెంకటగిరి-డక్కిలి మండలాల సరిహద్దులో ఎస్-ఎస్ కాలువ



డక్కిలి మండలం ఆల్తూరుపాడు వెలంపల్లి వద్ద ఆనకట్ట స్థలానికి సర్వే రాయి

ఒకటిన్నర ఎకరం కోల్పోతున్నా

మునీంద్ర, చీకిరేణిపల్లి



30 ఏళ్లుగా ఒకటిన్నర ఎకరం ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నా. ఈ భూముల్ని ఆనకట్టలో విలీనం చేయనున్నారు. పరిహారం ఇవ్వకపోతే కుటుంబం వీధిన పడే అవకాశముంది. పేద రైతులుగా గుర్తించి ప్రభుత్వం న్యాయం చేయాలి.

ఆనకట్ట వల్ల మేలు : శంకరయ్య, చీకిరేణిపల్లి



ఈ ఆనకట్ట వల్ల మా గ్రామాలకు సాగునీటి కరవు ఉండదనే సంతృప్తి ఉంది. అయితే చీకిరేణిపల్లి రెవెన్యూ పరిధిలో ఒకటిన్నర ఎకరంలో కొన్నేళ్లుగా పంటలు పండించుకుని జీవనం గడుపుతున్నాం. గిరిజనులమైన మా నుంచి ఈ భూములను తీసుకునే ముందు తగిన పరిహారం ఇప్పించి ఆదుకోవాలి.

త్వరలో టెండర్లు : సురేష్, తెలుగుగంగ పర్యవేక్షక ఇంజినీరు

ఆల్తూరుపాడు ఆనకట్ట నిర్మాణానికి రూ. 279 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు తయారుచేస్తున్నాం. ఈ నెలాఖరుకు నివేదికలను ప్రభుత్వానికి పంపించనున్నాం. మరో రూ. 129 కోట్ల అంచనాలతో కేపీ కాలువలో 34.1 కి.మీ దగ్గర ఎత్తిపోతల పథకం స్థాపించి ఆనకట్టకు గొట్టాల ద్వారా 3 కి.మీకు పైగా దూరం నీటిని తరలించనున్నాం. ఈ నీటిని ఆనకట్ట నుంచి ఆల్తూరుపాడు ఆయకట్టుకు పరిసర కొన్ని గ్రామాలకు స్థానికంగా తరలిస్తారు. ఎస్-ఎస్ కాలువ ద్వారా నాలుగైదు మండలాల్లోని 250 చెరువులకు సాగు, పలు ప్రాంతాలకు తాగునీటి అవసరాలకు నీటిని తరలించడం లక్ష్యం. కేపీ కాలువ వద్ద ఎత్తిపోతల పథకానికి వచ్చే నెలలో టెండర్లు నిర్వహించనున్నాం. ఆనకట్టకు కూడా రెండో విడత టెండర్లు వేస్తాం. తెలుగుగంగ పథకంలో భాగంగా దీనికి ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించనుంది.

గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

నెల్లూరు(సంక్షేమం), న్యూస్‌టుడే: ఐ.టి.డి.ఎ., రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాల్లోని గిరిజన నిరుద్యోగ యువతకు అకౌంట్ అసిస్టెంట్ ట్యాలీకి సంబంధించి మూడు నెలలపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఐ.టి.డి.ఎ. పి.ఒ. కమలకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. వయస్సు 18 నుంచి 30 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ చదివిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు మీసేవ ద్వారా జారీ చేసిన కుల, ఆదాయ, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, 2 ఫొటోలు, ఆధార్, రేషన్‌కార్డుల నకలుతో ఈనెల 21వ తేదీన వెంకటాచలంలోని వైటీసీ కేంద్రానికి హాజరుకావాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లను ఉపాధి నిధుల ద్వారా నిర్మించనున్నామని ఐ.సి.డి.ఎస్. పి.డి. ప్రశాంతి పేర్కొన్నారు. నెల్లూరు మహిళా ప్రాంగణంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ఇస్తున్న సరకులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలు, ఖాళీగా ఉన్నపాఠశాలలకు అంగన్‌వాడీ కేంద్రాలను తరలించాలన్నారు. ఇప్పటి వరకు 60 భవనాలు గుర్తించినట్లు తెలిపారు. మిగిలిన భవనాలను గుర్తించాలన్నారు. అలాగే చురుగా పనిచేసే కార్యకర్తలకు అవగాహన కల్పించి, వారి ద్వారా మిగిలిన వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.డి. శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు అభినందన శుభాకాంక్షలు

శ్రీ తాతపూడి నాగరాజు గారు
(జూనియర్ అసిస్టెంట్), RDO Office, Atmakur
ఉద్యోగ నిర్వహణలో ఉత్తమ సేవలందించి అధికారుల మన్ననలు పొంది నేడు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున మంత్రిగారు మరియు జిల్లా కలెక్టర్ గార్ల చేతులమీదుగా ఉత్తమ అవార్డు తీసుకున్న గా॥ శ్రీ తాతపూడి నాగరాజు గారికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటూ..
భార్య : శ్రీమతి జెన్నీఫర్
నాన్న : తాతపూడి యాకోబు, అమ్మ : సలోమి, తమ్ముడు : చినరామయ్య

EENADU SMART DISPLAY Only on Thursday
Gleneagles Global Health City
A PARKWAY PANTAI ENTERPRISE
మీరు క్రింది లక్షణాలతో బాధపడుతుంటే క్లినిక్‌కు విచ్చేయండి.
తుంటి నొప్పి, పొత్తికడుపు నొప్పి (PELVIS) వెన్నెముక చివరిభాగంలో నొప్పి, మోకాలు నొప్పి, వీపు నొప్పి మరియు మెడనొప్పి
ఆర్థో & వెన్నెముక క్లినిక్
ఇప్పుడు నెల్లూరులో
19.08.2017 (శనివారం) ఉ॥ 10.00 - మ ॥2.00 వరకు
ప్రఖ్యాత ఆర్థో సర్జన్ ద్వారా కన్సల్టేషన్
డా॥ A.R. కేశవన్ MS (Ortho)
సీనియర్ కన్సల్‌టెంట్ ఆర్థోపెడిక్ & జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
గ్లెనీగల్స్ గ్లోబల్ హెల్త్ సిటి
తుంటి-కీలు కలయిక దగ్గర, మోకాలు జాయింట్, వెన్నెముక చివరి భాగములో నొప్పి లేదా వాపు వున్నా, ముఖ్యంగా ఉదయం పూట కీళ్ళు బిగుసుకుపోతున్నా, కీళ్ళుచుట్టూ వెచ్చదనం, కీలు చుట్టూ చర్మము ఎర్రగా వుండుట, కీలు కదిలించటం కష్టంగా వున్నా, మోకాలు మార్పిడి, తుంటి మార్పిడి కోసం సంప్రదించండి.
19.08.2017 (శనివారం) ఉ॥ 10.00 - మ ॥2.00 వరకు
ప్రఖ్యాత వెన్నెముక సర్జన్ ద్వారా కన్సల్టేషన్
డా॥ S.ఫణి కిరణ్
MBBS, MS (Ortho), DNB (Orthopedic Surgery), FNB (Spine Surgery), MNAMS, Fellowship in Spine Surgery (Hong.Kong, Germany)
కన్సల్టెంట్ - స్పైన్ ఇన్స్టిట్యూట్, గ్లెనీగల్స్ గ్లోబల్ హెల్త్ సిటి
కాళ్ళలో బలహీనతతో బాధపడుతున్నా, పిరుదులు, మొల భాగములలో, గజ్జల్లో స్పర్శ లేకున్నా, గతంలో తీవ్ర గాయాలతో బాధపడినా, నొప్పుల మందులు తరచుగా వాడి ఇబ్బందులు పడుతున్న వారు, స్టెరాయిడ్స్ చాలాకాలంగా తీసుకొంటున్నా, సవరించ అవసరమున్న వెన్నెముక శస్త్రచికిత్సలు, స్కోలియాసిస్ & కైఫోసిస్, విఫలమైన స్పైన్ సర్జరీలు ఆపరేషన్ లేకుండా వెన్నెముక ఇంజెక్షన్లు, కీహోల్ వెన్నెముక సర్జరీ అవసరమైన వారు, మెడనొప్పి, నడుము, భుజాల నొప్పులు, కీళ్ళు, కండరాల నొప్పులు, వెన్నెముక మీద కణితలు, వెన్నెముక లోపాలు, మైక్రోస్కోపిక్ / ఎండోస్కోపిక్ డిస్కెక్టమీ శస్త్రచికిత్స కోసం, వెన్నెముక ఇన్ఫెక్షన్లు (చీము గడ్డలు) వున్న వారు సంప్రదించండి.
వేదిక
గ్లెనీగల్స్ గ్లోబల్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్
ACN బిల్డింగ్, సండేమార్కెట్ దగ్గర, నెల్లూరు-524001
అపాయింట్‌మెంట్ మరియు వివరములకు సంప్రదించండి 97049 99923

చెన్నై హాస్పిటల్స్ ఇన్‌ఫర్‌మేషన్ సెంటర్
చెన్నైలోని ఫెర్టిలిటి సెంటర్స్‌లో నెం.1 ర్యాంకింగ్ పొందిన
ప్రశాంత్ ఫెర్టిలిటి రీసెర్చ్ సెంటర్, చెన్నై

గత సంవత్సరం 2వ ర్యాంక్‌లో వున్న
ప్రశాంత్ ఫెర్టిలిటి సెంటర్
సమర్థత మరియు ప్రెగ్నెన్సీ సక్సెస్ రేటు ద్వారా తన రికార్డును తానే అధిగమించి చెన్నైలోని ప్రముఖ ఫెర్టిలిటీ సెంటర్స్‌లో అగ్రస్థానాన్ని పొందింది.
గత 17 సం॥లుగా నెల్లూరు జిల్లా ప్రజలకు అత్యుత్తమ ఫలితాలను అందించి సుపరిచితురాలైన
డా॥ గీతా హరిప్రియ MD., DGO., FRCOG (London)
INFERTILITY SPECIALIST
పెళ్ళై ఎక్కువ సంవత్సరములైనా పిల్లలు కలగని వారికి
ఎక్కువ సార్లు అబార్షన్లు అవుతున్నవారికి
పిల్లలు లేకుండా ఆపరేషన్ చేసుకొని తిరిగి పిల్లలు కావాలనుకునే వారికి
IUI, IVF, ICSI పద్ధతి ద్వారా గర్భధారణకు
అన్నిరకముల గర్భ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక చికిత్స


ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొనవలెను అపాయింట్‌మెంట్లు పరిమితం.
డా॥ జి.గోపాలస్వామి
M.S., FRCS., (Andrologist)
MALE INFERTILITY SPECIALIST
పురుషులలో వీర్యకణాలు తక్కువగా ఉన్నవారికి
అంగస్తంభన సమస్యలతో బాధపడే వారికి సంతాన లేమితో బాధపడేవారికి
ఇతర లైంగిక సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక చికిత్స
తేది : 20-08-2017 (ఆదివారం) ఉ॥ 10 నుండి మ॥ 2 గం॥ల వరకు
CHENNAI HOSPITALS INFORMATION CENTRE
16/2/106, ఫస్ట్ ఫ్లోర్, కాంప్లెక్స్ రోడ్, డా॥ మధుసూదనశాస్త్రి హాస్పిటల్ ప్రక్కన, పొగతోట, నెల్లూరు
Call: 0861-3209990, 93999 99951, 93999 99990
అన్నిరకముల రక్త పరీక్షలు, చెన్నై మందులు అందుబాటులో కలవు

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT



ప్రతిభ

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9 సెప్టెంబరు*
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12 సెప్టెంబరు*
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15 సెప్టెంబరు*

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
 పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
 పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
 ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
 ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
 పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
 పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. (మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
 పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.
 పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రిబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.
 పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.
 పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.
 పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
 పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.
 పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.
 పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులను భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) -1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ -1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men = 8×32 women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16}$ = 16 days

42. Side of the square
$= \sqrt{1024}$ = 32 cm.
∴ Length of rectangle
$= 2 \times 32$ = 64 cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
∴ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
$\Rightarrow$ 5x + 20 = 220 $\Rightarrow$ x = 40
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
∴ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
∴ Required total fare
= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12}$ = 30 kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100}$ = 75 kmph
∴ Speed of car $= \frac{3}{5} \times 75$ = 45 kmph
∴ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
∴ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
∴ $x = 3$ or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
∴ $y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$
∴ $x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
∴ $y = \sqrt{121} = \pm 11$
∴ $x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
∴ x = y

59. I. 9x – 4x = 54.55 + 15.45
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
∴ x = y

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
∴ x = – 5 or – 6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
∴ y = – 3 or – 4
Clearly, x < y

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 =$ [410]

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 =$ [77]

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = [302]

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 =$ [120]

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 =$ [734]

Calculations (66 – 70):
∴ 25% = 75
∴ 100% $= \frac{75}{25} \times 100 = 300$
∴ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
∴ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
∴ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
∴ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
∴ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
∴ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
∴ $x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$
∴ Required difference = 5x – x
$= 4x = 4 \times 30 = 120"$

80. On dividing 1740 by 88,
the remainder = 68
∴ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2.
- పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: careers.ecil.co.in

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం

– ఎమర్సన్


పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = **తోయు**
- మకరం = **మొసలి**

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!

ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.



- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మేవాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!

టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి

భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?



ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! **ఏది భిన్నం:** C **జతపరచండి:** 1.సి 2.డి 3.బి 4.ఎ **ఎవరు నేను:** Problem

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

ఇదేమి చోద్యం?

90 ఎకరాల సర్కారు భూమి ఆక్రమణ

చేష్టలుడిగి చూస్తున్న రెవెన్యూ అధికారులు



పంటసాగుకు సిద్ధం చేసిన ఆక్రమిత భూమి



ప్రభుత్వ భూమిలో హద్దుల కోసం ఏర్పాటు చేసుకున్న కర్రలు

న్యూస్‌టుడే, మహమ్మదాపురం (వరికుంటపాడు)

పేదోడికి సెంటు జాగా ఇవ్వాలని అడిగితే సవాలక్ష కారణాలు చెపుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటారు రెవెన్యూ అధికారులు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 90 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు చోటా నాయకులు ఆక్రమించుకుంటే చేష్టలుడిగి చూస్తున్నారు. ఈ అక్రమం వరికుంటపాడు మండలం మహమ్మదాపురం పంచాయతీ చోటుచేసుకుంది. ఈ గ్రామంలోని సర్వేనెంబరు 155, 156లలో సుమారు 91 ఎకరాలకుపైగానే ప్రభుత్వ భూమి ఉంది. కొంతమంది అమాయక రైతులను అడ్డం పెట్టుకుని కొంతమంది స్థానిక నాయకులు ఆ భూములను ఆక్రమించుకున్నారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని తమ సొంత భూమి మాదిరిగా ప్రైవేటు సర్వేయరు ద్వారా కొలతలు వేయించి.. హద్దులు నిర్ణయించుకుని దర్జాగా దున్నకాలు చేపడుతున్నారు. ఈ అక్రమ వ్యవహారమంతా కళ్ల ముందే జరుగుతున్నా.. స్థానిక రెవెన్యూ అధికారులు మాత్రం మాకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు వాటాలు పుచ్చుకునే ఇలా వ్యవహరిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులు అంతటితో ఆగకుండా మరికొంత ప్రభుత్వ భూమికి ఎసరు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. రెండురోజులుగా ఈ ఆక్రమణల పర్వం కొనసాగుతున్నా అడ్డుకునే నాథుడే లేరు. గతంలో భూ పంపిణీలో పట్టాలు పొందిన రైతులు తమకు సెంటు భూమి లేదంటూ భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి కబ్జా కోరల్లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

జి.శ్రీనివాసులు, తహసీల్దారు, వరికుంటపాడు

ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా సర్కారు భూములను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. మహమ్మదాపురంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న విషయం మా దృష్టికి కూడా వచ్చింది. ఆ ప్రాంతానికి వీఆర్వో మురళిని పంపించి ఆక్రమణను నిలిపివేయడంతోపాటు 'ప్రభుత్వ భూములలోకి ఎవరైనా అడుగు పెడితే చట్టరీత్యా శిక్షార్హులు' అనే బోర్డులను కూడా ఏర్పాటు చేయిస్తాం.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నార్తురాజుపాళెం (కొడవలూరు), న్యూస్‌టుడే : భార్య ప్రవర్తనపై అనుమానంతో ఓ వ్యక్తి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు అసోంకు చెందిన అలీహుస్సేన్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రియాంక ప్రేమ వివాహం చేసుకొని ఎంతో అన్యోన్యంగా జీవించేవారు. వారిద్దరు స్థానికంగా బాడుగ ఇంట్లో ఉంటూ ఓ రొయ్యల కర్మాగారంలో పని చేస్తున్నారు. ప్రతిరోజు మాదిరిగానే మంగళవారం సాయంత్రం భార్యాభర్తలిద్దరూ విధులు ముగించుకొని ఇంటికి వస్తుండగా భార్య ప్రియాంక వేరే వ్యక్తితో మాట్లాడుతుండడాన్ని భర్త చూసి ఆమెను మందలించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అనంతరం అలీహుస్సేన్ ఒక్కడే ఇంటికి వెళ్లి తలుపులు వేసుకొని లోపల గడియ పెట్టి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ప్రియాంక ఇంటికి వచ్చి చూడగా తలుపునకు గడియ వేసి ఉంది. చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగలగొట్టి చూడగా అలీహుస్సేన్ మృతిచెందాడు. ఈ మేరకు ఎస్సై అంజిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. శవపరీక్ష కోసం మృతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్యాభర్తలిద్దరి వైపు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని ఎస్సై తెలిపారు. అసోంలో వరదల కారణంగా మృతుడి కుటుంబ సభ్యులు వచ్చే అవకాశాలు లేనట్లు తెలుస్తోంది.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐజీడీఎస్‌యూ నిరవధిక సమ్మె

నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు

స్యలు పరిష్కరించాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం (ఏఐజీడీఎస్‌యూ) డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని ప్రధాన పోస్టాఫీసు వద్ద యూనియన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ కార్యదర్శి ఇస్మాయేల్ మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటలు మాత్రమే పని కల్పించాలని, అదనపు చాకిరి చేయించరాదని, ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. క్యాట్ దిల్లీ, మద్రాసు కోర్టుల ఆదేశాల మేరకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరును తాకిన క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం

చిల్లకూరు, న్యూస్‌టుడే : జిల్లాలో సంచలనం రేపిన క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం చిల్లకూరును తాకింది. మండలంలోని పలు గ్రామాల్లో బెట్టింగ్ మూలాలున్నట్లు తేటతెల్లమైంది. క్రికెట్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపి దానిని కూకటివేళ్లతో సహా పెకళించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడ్డ బుకీలను అదుపులోకి తీసుకొని విచారించడంతో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఈ ఉచ్చులో ప్రధానంగా యువత ఉండటమే విస్మయానికి గురిచేస్తోంది. గూడూరు పరిసర ప్రాంతాలకు చెందిన క్రికెట్ బుకీలు రబ్బానీ, ఆరుమూళ్ల సురేష్‌లను పోలీసు కస్టడీలోకి తీసుకొని విచారణ చేపట్టడంతో చిల్లకూరులోని పలు గ్రామాలకు చెందిన యువకుల పేర్లను వారు వెల్లడించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే అనుమానితులను అదుపులోకి తీసుకొని వాస్తవాలను వెలికితీయాలని జిల్లా ఎస్పీ స్థానిక రక్షక నిలయాధికారి అంకమ్మను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మండలంలోని తూర్పుకనుపూరు, బల్లవోలు, చింతవరం, అంకులపాటూరు గ్రామాలకు చెందిన చాకిరి సురేష్, చెరుకూరు వెంకటేశ్వర్లు, చేను వెంకటేశ్వర్లు, చెరుకూరు చంద్రశేఖర్, గిరిబాబు, మహ్మద్ అలీ, బూదూరు సుబ్బయ్య అనే ఏడుగురి యువకులను బుధవారం అదుపులోకి తీసుకొన్నారు. వారి వద్ద నుంచి పూర్తి సమాచారం రాబట్టే పనిలో పోలీసులు స్థానిక ఠాణాలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా బెట్టింగ్ వ్యవహారం సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తూర్పు కనుపూరు ప్రాంతానికి చెందిన ఓ యువకుడు చోటా నాయకుడి అవతారమెత్తి ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యటనల సందర్భంగా భారీగా ఖర్చు చేసి ఇటీవల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వారి వద్ద మన్ననలు పొందారు. తాజాగా పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకోవడంతో నాయకులు పైరవీలు చేసి కేసు నుంచి తప్పిస్తారేమేనన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. చిల్లకూరు మండలంలోనూ క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం నడుస్తున్నప్పటికీ ఇంతవరకూ నిఘా వర్గాలు, పోలీసులు పసిగట్టలేకపోవడంపైనా విమర్శలు వినిపిస్తున్నాయి.

భాజపాలో ఓబీసీలకు పెద్దపీట : కర్నాటి

నెల్లూరు (బృందావనం), న్యూస్‌టుడే : భాజపాలో ఓబీసీ వర్గానికి పెద్ద పీట వేయడం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి తెలిపారు. ఈ నెల 28న విజయవాడలో జరిగే రాష్ట్ర ఓబీసీ సమావేశానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా రానున్నారన్నారు. బుధవారమిక్కడి కార్యాలయంలో ఓబీసీ నాయకులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పాల్గొనే వారి జాబితాను ఈనెల 20వ తేదీ లోగా తయారు చేస్తామన్నారు. సెప్టెంబరు 10వ తేదీన మళ్లీ జరిగే ఓబీసీ సమావేశంలో మోర్చా సమావేశంలో మండల, జిల్లా స్థాయి కమిటీలను నియమిస్తామన్నారు. ప్రధానమంత్రితో పాటు ఇతర ముఖ్య నేతలందరూ ఓబీసీ లేనన్నారు. ఈ సమావేశంలో ఆ విభాగం మోర్చా జిల్లా అధ్యక్షుడు బత్తుల కృష్ణయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడతల రమేష్, నగర అధ్యక్షుడు మండ్ల ఈశ్వరయ్య, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి వనిత ఫ్యామిలీ కార్డు పక్షోత్సవాలు

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే : నెల్లూరు రీజియన్ పరిధిలో గురువారం నుంచి 31వ తేదీ వరకు వనిత ఫ్యామిలీ కార్డుల ప్రాధాన్యత పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్‌ఆర్టీసీ నెల్లూరు ఆర్ఎం జి.రవివర్మ తెలిపారు. బుధవారం సాయంత్రం ఆర్టీసీ కార్యాలయంలోని తన ఛాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఆర్టీసీ వనిత ఫ్యామిలీ కార్డులను రూ.100కే అందజేస్తోందన్నారు. దీన్ని తీసుకున్న వారి కుటుంబలోని అయిదుగురు వ్యక్తులకు ఈ కార్డు వర్తిస్తుందన్నారు. ఎక్స్‌ప్రెస్, తెలుగు వెలుగు బస్సుల్లో 10 శాతం రాయితీతో రెండేళ్లపాటు ప్రయాణించవచ్చని, కుటుంబంలో అయిదుగురే కాకుండా ఇంకా సభ్యులుంటే ఒక్కో వ్యక్తి రూ.20లతో యాడ్ కార్డు పొందవచ్చని వివరించారు. కార్డుదారులకు ఏడాదికి లక్ష రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. జిల్లాలో 8.7 లక్షల మంది తెల్ల రేషన్ కార్డుదారులున్నారి అయితే ప్రస్తుతం వనిత కార్డు పొందిన వారు కేవలం 21వేల మంది మాత్రమే ఉన్నారన్నారు. మిగిలిన వారందరూ ఈ వనిత కార్డకు అర్హులన్నారు. ఈ పక్షోత్సవాల సందర్భంగా ఆర్టీసీకి సబందించిన సమన్వయ కర్తలను సంప్రదించి తక్షణం కార్డులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటిఎం సత్యనారయణ తదితరులు పాల్గన్నారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీరు చెన్నైలో అదృశ్యం

శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



అదృశ్యమైన వెంకటసాయితేజ

జమ్మలపాలెం (జలదంకి), న్యూస్‌టుడే : చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా ఉద్యోగం చేస్తున్న జలదంకి మండలం బీకే అగ్రహారం గ్రామానికి చెందిన యువకుడు మూడు రోజులుగా కనిపించకపోవడంతో ఇక్కడ ఆయన కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆ యువకుడి తండ్రి, స్నేహితులు గాలిస్తున్నా ఇంతవరకు ఆచూకీ లభించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సేకరించిన వివరాల ప్రకారం.. జలదంకి మండలం బీకే అగ్రహారం గ్రామానికి చెందిన కంచర్ల ప్రసాద్ కుమారుడు వెంకట సాయితేజ చెన్నైలో ఇంజినీరింగ్ పూర్తి చేసి.. రెండేళ్లుగా అక్కడే మైన్‌ట్రీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. చెన్నైలోని మహాబలిపురం రోడ్డు సమీపంలోని కందన్ చావిడి వద్ద స్నేహితులతో కలిసి అద్దె గదిలో ఉంటున్నాడు. ఇటీవల వరుసగా వచ్చిన సెలవులకు తన మిత్రులందరూ వారి వారి స్వగ్రామాలకు వెళ్లారు. గదిలో ఒంటరిగా ఉన్న వెంకట సాయితేజ ఈనెల 13వ తేదీ ఆదివారం ఉదయం ఫోన్ చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడాడని, తర్వాత నుంచి కుటుంబ సభ్యులు ఫోన్ చేసినా స్పందించలేదన్నారు. అయితే అదేరోజు సాయంత్రం సాయితేజ ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్తుండగా చుట్టుపక్కల వారు చూశారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. సాయితేజ తరుచుగా సెలవు దినాల్లో బీచ్‌కు వెళ్ళి మైదానంలో క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. అతని వివరాల కోసం స్నేహితులకు ఫోన్ చేయగా రూంలో సెల్‌ఫోన్, గుర్తింపుకార్డు, పర్సు ఉన్నాయని, వెంకట సాయితేజ ఆచూకీ మాత్రం తెలియడం లేదని వారు తెలిపారు. వారు అక్కడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. చెన్నై పోలీసులు మెరినా బీచ్ నుంచి పాళ్లపాకం బీచ్ మధ్య ఉన్న ఐదు పోలీస్‌స్టేషన్ల పరిధిలో విచారించినా వెంకటసాయితేజ ఆచూకీ తెలియలేదని వారు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న తండ్రి ప్రసాద్ మంగళవారం చెన్నై చేరుకుని కుమారుని కోసం గాలిస్తున్నారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' ప్రసాద్‌ను చరవాణి ద్వారా పలకరించగా.. వెంకటసాయితేజకు సముద్రంలో ఈతకొట్టే అలవాటే లేదని చెప్పారు. తన ద్విచక్ర వాహనాన్ని బీచ్ ప్రాంతంలో పార్కింగ్ చేశాడని తెలిపారు. వెంకటసాయితేజ స్నేహితుడి చెల్లెలి వివాహానికి హాజరయ్యే నిమిత్తం ఇంటికి వచ్చేందుకు బుధ, గురువారాల్లో విధులకు సెలవు పెట్టాడని వివరించారు. ఎవరైనా నగుదు కోసం సాయితేజను కిడ్నాప్ చేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. తమ కుమారుడికి ఎవరితోనూ విరోధం లేదని చెప్పారు. వెంకటసాయితేజ కుంటుబ సభ్యులు రెండేళ్లుగా జమ్మలపాలెంలోని హ్యాపీ హోమ్ అపార్డుమెంట్‌లో ఉంటున్నారు. తన కుమారుడు కనిపించడం లేదని తెలిసినప్పటి నుంచి సాయితేజ తల్లి, ఇతర కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

18న విద్యుత్తు ఒప్పంద కార్మికుల 'చలో తిరుపతి'

నెల్లూరు(విద్యుత్)న్యూస్‌టుడే: విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆసంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ దొరను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఈనెల 18న చలో తిరుపతి కార్యక్రమానికి పిలుపునిచ్చారు. రెండు దశాబ్దాలుగా ట్రాన్స్‌కో, డిస్కం ,జెన్‌కోలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తిరుపతిలో బహిరంగ సభ నిర్వహించి కార్మిక సంఘనాయకులు ర్యాలీగా సీఎండీ కార్యాలయానికి చేరుకుని ఛైర్మన్‌తో సమావేశం కానున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

Downloaded from PaperBoy App https://goo.gl/yR30FT

అధ్వానంగా పార్కులు

పురపాలకసంఘాల్లో ఇదీ పరిస్థితి

నిర్లక్ష్యం సేద తీరుతోంది!



వెంకటగిరి:కూర్చునేందుకు వీలు లేని రంగులరాట్నం



గూడూరు పట్టణం: ముళ్ల కంపల మధ్య ఎన్టీఆర్ పార్కు



కావలి: ఎస్‌బీఐ కాలనీ ఉద్యానవనంలో శిథిలమైన జారుడుబల్ల

సెలవు రోజుల్లో చిన్నారులు ఆటవిడుపుగా ఆడుకోవాలన్నా. పెద్దలు కొద్దిసేపు సేద తీరాలన్నా. యువత ఆహ్లాదకరంగా కబుర్లు చెప్పుకోవాలన్నా ఉన్న ఏకైక వేదిక పార్కులు. జిల్లాలో నగర, పురపాలక సంఘాల్లోని పార్కులు ఆక్రమణలకు గురయ్యాయి. మరికొన్ని నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. రూ.లక్షలు పోసి ఉద్యానవనాన్ని తీర్చిదిద్దారు. సిమెంటు కుర్చీలు, చల్లని గాలి కోసం మొక్కలను పెంచారు. ఇవన్నీ నాటి వైభవం. పార్కులను తీర్చిదిద్దాలని భావించిన పాలకులు రూ.లక్షలు వెచ్చిస్తున్నా ఏ సౌకర్యమూ పట్టుమని మూడురోజులు కూడా ఉండటం లేదు. పిల్లల కోసం తెచ్చి అమర్చిన ఆట పరికరాలు శిథిలమైపోయాయి. నెల్లూరు మినీ బైపాస్‌రోడ్డులోని మిలీనియం పార్కు అసలు నామరూపాలే కోల్పోయింది. పార్కును ఆక్రమించి పూలమొక్కల వ్యాపారం చేసుకుంటున్నారు. రంగనాయకులపేటలోని పినాకినీ పార్కు వ్యర్థాలతో కంపుకొడుతుంది. పందులు తిరుగుతున్నాయి. వెంకటగిరిలో చిన్నారులు కోసం ఏర్పాటు చేసిన పార్కు ఆటలాడుకునే వస్తువులు లేక పార్కు నిర్జీవంగా మారింది. నాయుడుపేట పట్టణంలో ప్రజలు కాసేపు సేద తీరేందుకు పార్కు సదుపాయం లేక ఇళ్లకే పరిమితం అవుతున్నారు. గూడూరు పురపాలక సంఘం పరిధిలో మార్కెట్ వద్ద ఉన్న ఏనుగు నరహరరెడ్డి పార్కు, సొసైటీ ప్రాతంలో ఉన్న ఎన్టీఆర్ పార్కు, పొట్టి శ్రీరాముల పార్కు, సీవీసీ పార్కు రెండో పట్టణ ప్రాంతంలో ఉన్న పార్కు ఇతర పార్కులు దుస్థితిలో ఉన్నాయి. కావలి పట్టణంలో ఎస్‌బీఐ కాలనీ, వివేకానందపార్కు, ఇందిరానగర్, అంబేడ్కర్‌నగర్, బాపూజీనగర్‌లో పార్కులు అధ్వానంగా ఉన్నాయి.



గూడూరు పట్టణం: దుస్థితిలో ఏనుగ నరహరరెడ్డి ఉద్యానవనం



వెంకటగిరి: కనిపించని పచ్చదనం





గూడూరు పట్టణం: సీవీసీ పార్కులో ఉపయోగపడని వాటర్‌పూల్.. కావలి: పచ్చదనంలేని ఎస్‌బీఐ కాలనీ పార్కు



కావలి పట్టణంలో రూపుకోల్పోయిన వివేకానంద పార్కు









నెల్లూరు: మిలీనియం పార్కును ఆక్రమించిన పూల వ్యాపారం..నెల్లూరు: పినాకిని పార్కులో పెరిగిన పిచ్చిమొక్కలు.. వెంకటగిరి:విరిగిన ఊయల..నాయుడుపేట: ఆవరణలోని ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద పశువులు

SHINE
IAS STUDY CIRCLE, TIRUPATI BRANCH
GROUP-II
2017 గ్రూప్-2 పరీక్షల్లో ప్రభంజనం సృష్టించిన షైన్
లాంగ్ టర్మ్ బ్యాచ్
అడ్మిషన్లు జరుగుచున్నవి
8186003399
8186884499

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
ఆగస్టు 27న కర్నూలులో
వీరశైవ లింగాయత్ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ కర్నూలులో పరిచయ వేదిక నిర్వహిస్తుంది. రిజిస్ట్రేషన్స్ దిగువ చిరునామాల్లో / ఆన్‌లైన్ www.eenadupellipandiri.net లో కూడా చేసుకోవచ్చు.



వేదిక : అవోప సేవ సదన్, BSNL క్వార్టర్స్ ఎదురుగా, సుంకేశుల రోడ్, రోజా స్ట్రీట్, కర్నూలు
తేది : ఆగస్టు 27, 2017 ఆదివారం
సమయం : ఉదయం గం. 9:00 ల నుండి

వీరశైవ లింగాయత్
వధూవరుల వివాహ పరిచయ వేదిక

10% Discount
ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 17-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఫోన్ : 8008551140
40/319-1, ఈనాడు ఆఫీస్, 1వ అంతస్తు, రాజ్ థియేటర్ ఎదురుగా, రాజ్ విహార్, కర్నూలు.

ఈనాడు
ప్రత్యేకతలివీ:-
- వధువు / వరుడు వారి ఇష్టాఇష్టాల పరిచయం.
- వధువు / వరుడు వివరాలతో కూడిన సి.డి. పంపిణీ.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 "కాంటాక్ట్ నంబర్స్" 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ వోచర్ అందచేయబడును.
- పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడు తో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
- రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2,100/- మాత్రమే.

(ఈ క్రింద ఇచ్చిన ఈనాడు కార్యాలయాలలో (ఉ॥ గం. 09.00 ల నుండి సాయంత్రం గం. 05.30 ల వరకు) వివరాలు నమోదు చేసుకోవచ్చు.)
రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు / వరుడుల ఐ.డి. ప్రూఫ్ తీసుకురాగలరు.
ANANTAPUR : 8008551134 | KADAPA : 8008551141 | TIRUPATI : 9100058126 | NELLORE : 9704671294 | MAHABOOBNAGAR : 8008551130